VISALAANDRHA, VIJAYAWADA-4 Phone 376 * * * Regd No. H- 203

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 11] విజయవాడ • 13-4-1965 మంగళవారం [6 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15 50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2.65	2 90

భారతదేశమందలి నృత్యప్రదర్శకులకు గొప్పఅవకాశం

నృత్యమునకు, ప్రథమ బహుమతి బంగారు హస్త కంకణమును మరియు బంగారు పతకమును నగదు రూపేణ రు 116/ల ఇవ్వబడును కడప పట్టణమున మేనెలలో శ్రీ శ్రీనివాస కళా పరిషత్తువారికి నృత్య, గాయక, వాయిద్య నాటక నాటిక ఏకపాత్రాభినయ పోటీల నిర్వహణ జరుపబడును కాన పోటీలలో పాల్గొనువారు మేనెల 10 వ తేదీ లోపల దరఖాస్తులు పంపుకొనవలయును దుఖాస్తులకొరకు తమ చిరునామా వ్రాసిన పోస్టులు కవరును పంపవలయును. పై పోటీలలో పాల్గొని ఎన్నికైన వారిని ప్రయివేటు ఫిలిం సంస్థ డైరెక్టర్ దర్శకులో అర్హులైనవారిని నూతన కళాకారులతో తీయనున్న చిత్రానికి ఎన్నుకొనెదరు

వివరములకు :
శ్రీ శ్రీనివాస కళా పరిషత్తు (Regd)
17/233 B K M. స్ట్రీటు, కడప (ఆంధ్రప్రదేశ్)

గొరికపూడి జోసఫ్‌ను బలపరుస్తూ శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రకటన

కాంగ్రెసుకు ఓటువేస్తే దేశానికి మేలుచేకూరే రోజులు గతించాయని వివరణ

ఉపాధ్యాయుల కరువు భత్యానికి డబ్బెక్కడిది?

ఆర్థిక మంత్రి కృష్ణమాచారి మీమాంస

లక్నో, ఏప్రిల్ 11

ఉపాధ్యాయుల కోర్కెలను తీర్చేటందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిబాధ్యత తీసుకోవడం అవసరం అని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల ఉపాధ్యాయులకు కరువు భత్యం ఇవ్వడమనేది చాలా పెద్దదని, ఉపాధ్యాయుల జీతాలు చాలా స్వల్పంగా వున్నాయనేది నిజమే అందులో ఎలాంటి భేదాభిప్రాయమూ లేదు. అయితే, ఆర్థికవనరుల వేకరణ ఎలా అనేదే సమస్య" అని ఆయన అన్నారు.

"ఉపాధ్యాయుల కోర్కెలమీద సానుభూతితో పరిశీలిస్తామని కేంద్ర విద్యామంత్రి హామీ ఇచ్చారు. ఆ విషయంలో నా సహచరునితో నాకేలాంటి భేదాభిప్రాయమూ లేదు. నేను ఆర్థికశాఖ మంత్రిని. అన్ని రాష్ట్రాలకూ ఆర్థికవనరులు చూసే బాధ్యత నాదే. ఉపాధ్యాయుల కరువుభత్యం సమస్య ఒక్కటి తప్ప (వదేశ్ కే పరిమితం కాదు అందు కని వివిధ రాష్ట్రాలకు తోడ్పడేటందుకు అనువైన పద్ధతులను నేను అన్వేషించాలి.

'అయితే చివరకు ఆర్థిక వనరులను వేకరించే బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలదే అవుతుంది' అని ఆయన అన్నారు.

బెంగాల్ కార్మిక మంత్రికి అవమానం

శ్రీ నందాకు అతుల్యఘోష్ లేఖ

కలకత్తా, ఏప్రిల్ 11

కేంద్ర హోంశాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా కలకత్తావచ్చినప్పుడు ఆయనకు స్వాగతమివ్వవచ్చిన రాష్ట్రకార్మిక మంత్రి శ్రీ విజయసింగ్ నాహర్‌ను శ్రీ నందా కారులోకిరానివ్వక అవమానంచేసినట్లు శ్రీ అతుల్య ఘోష్ శ్రీ నందాకు ఒకలేఖవ్రాశారు.

శ్రీ నందాకు స్వాగతం ఇవ్వడానికై ముఖ్యమంత్రి శ్రీ నాహర్‌ను నియోగించారు. ఒక పెద్ద పారిశ్రామిక యజమాని తన కారులో శ్రీ నందాను రాజభవన్‌కు తీసుకు వెళ్ళేడు. శ్రీ నాహర్ కూడా ఆ కారులోకి రాబోయేసరికి ఆ పారిశ్రామిక యజమాని అప్పటికే జనం ఎక్కువైపోయారన్నాడట. వెంటనే శ్రీ నాహర్ ఆ కారు దగ్గర నుంచి వచ్చేశారు.

"వ్యాపారస్తులూ, పరిశ్రమ యజమానులు అందిన మిత్రుల కోపం" తన సహచరుణ్ణి శ్రీ నందా వంటి పెద్దనాయకుడు విస్మరించాడని నిన్నటం తనకెంతో బాధ కలిగించిందని శ్రీ ఘోష్ తమ లేఖలో వ్రాశారు.

ధరలు తగ్గాయంటు

టి టి. కె. వింత ప్రకటన

లక్నో, ఏప్రిల్ 11

సరకుల ధరలు 183 పాయింట్ల నుంచి 152 పాయింట్లకు తగ్గిందని మరో 15 పాయింట్లు తగ్గించాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కె అన్నారు

నేడిక్కడొక పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, "ఎంతో కొంత మేలు చేయడానికి మేము క్రమక్రమంగా దర్యాప్తు తీసుకుంటున్నాం" అని చెప్పారు.

దొంగదెబ్బను బట్టింగా బయటపెట్టాలనే విజ్ఞప్తి వలితం ఎలా ఉందని అడిగిన ప్రశ్నకు, బాగా బాగున్నదని అన్నారు. ఇంకా 2½ వారాలు గడువుందని చెప్పారు.

ఏవారాలు ఈ విజ్ఞప్తివల్ల ముందుకు వచ్చాయని అడిగిన ప్రశ్నకు మధ్యరక అదాయ కర్గాలవారని చెప్పారు.

ఆఫ్రో - ఆసియా దేశాల మహాసభలో మలేషియా ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తే బలపరుస్తున్నదని మలేషియా డిప్యూటీ ప్రధాని టుంక్ అబ్దుల్ రజాక్ చెప్పారు.

వేమూరు నియోజకవర్గంలో పోటీచేసే కమ్యూనిస్టు అభ్యర్థి వ్యవసాయకార్మిక కుటుంబానికి చెందినఅనుభవశాలిఅని వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 10

నేషనల్ డెమొక్రటిక్‌పార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం గుంటూరుజిల్లా వేమూరు నియోజకవర్గంనుండి రాష్ట్రశాసనసభకు జరుగనున్న ఉపఎన్నికలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని గెలపించవలసిందని కోరుతూ ఈ విధంగా ప్రకటిస్తున్నారు.

"ఒకానొకప్పుడు కాంగ్రెసుకు లోటు చేయడం - దేశానికి వోటు చేయడంగానే అంటే సాధారణ ప్రజానీకానికి, మేధావులకు నమ్మకం, కాదిక దళితవర్గాలకు వోటువేయడంగానే వుండేది. ఈ వేళ పరిస్థితి దానికి కేవలం వ్యతిరేకం. పోటీ చేస్తున్న అభ్యర్థి కమ్యూనిస్టు అని సంతోషపడకుండా కాంగ్రెసుకు వ్యతిరేకంగా వోటుచేయండి. నామట్టుకు నేను కమ్యూనిస్టును కాను. అనేక విషయాలలో వారితో ఏకీభవించనూవాడ. అయితేనేం, కాంగ్రెసు పాలనా ఎన్నడులను అంగీకరించడం కేవలం అసంభవమైపోయింది అది అయోగ్యతను కోల్పోయింది. పన్ను విధించేటప్పుడు నోరుకొట్టి ధనార్జనపరులూ ఎదవివ్యాపారాలు ఎదలూ ముఖంగా బ్రతకడానికి అదొక ఆశ్రయం అయిపోయింది. అదిరూపొందించిన పథకాలు భగ్నమయాయి మహాత్ముని ధర్మావ మనం స్వాతంత్ర్యం సంపాదించుకొన్నాం. ఆ నాటికి మనకున్న లోటుల్లో ఆహారము ఒక్కటే. పదిహేడేళ్ళ కాంగ్రెసు పరిపాలన అంతరం మనకింకా తిండి లోటు వుండడమేకాక పీకలబంటి అప్పులలో మునిగిపోయాం. పన్నులకొక హద్దు లేదు. అవధి లేని ధరల పెరుగుదల ఇన్నికంట్రోళ్ళు పెట్టినా ప్రభుత్వజైళ్ళలోపై దీలకిచ్చేటుతపాటు కొద్ది అన్నంహూడా ఇచ్చితంగా పెట్టలేకుండి ప్రత్యామ్నాయ పార్టీలగురించిన వాదప్రతివాదాలతో ప్రజలకు వారి గేదం లేదు ఆ మాట కాంగ్రెసునే బలపరుస్తుంది. వాళ్ల తెలివిగల వాళ్ళు, వాళ్ళదీ అనినాదం వాళ్ళ మాటకలకు మోసపోయి కాంగ్రెసుకు వోటు వేయండి. కాంగ్రెసును ఉద్ధరించగల శక్తి మంతులు కాంగ్రెసు వెలుపల బోలెడుతమంది ఉన్నారు మీ నియోజకవర్గంనుంచి కాంగ్రెసుతో పోటీ చేస్తున్న అభ్యర్థి సామాన్యుడే కాదు, ఒకప్పుడు కాంగ్రెసుసభ్యుడుగా వున్నవాడే. మంచి క్రమశిక్షణ వున్నవాడు వ్యవసాయ కార్మిక కుటుంబంనుండి వచ్చాడు అయనకే వోటు చేయండి. అదే మంచి పని."

19 వ తేదీని లండన్ నుండి రాష్ట్రపతి రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

భారత రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ 19 వ తేదీన లండన్‌నుండి ఢిల్లీ నెల 19 వ తేదీన తిరిగి వస్తారని లండన్‌నుండి వచ్చిన వార్త ద్వారా తెలుస్తున్నది. ఇదే రోజు ప్రధాని శాస్త్రి డా॥ హుస్సేన్ కలుసుకొని సంభాషణలు జరుపుతారు

అధికధరల కారకులు

శ్రీ జగజ్జీవనరామ్ వివరణ

లక్నో, ఏప్రిల్ 12

వ్యాపారస్తులు, ఉత్పత్తిదార్లు, కూడా అధికధరలకు కారకులేనని కేంద్ర మాజీ మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం నేడిక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ అన్నారు. "అయితే పభుత్వమే ఆహార ధాన్యాల సంపకం చేపడితే అందు వలన ప్రజలకు మరింత కష్టాలు కిట్టుతాయి జాతీయాదాయం పెరిగి నప్పటికీ దేశం అనేక రంగాలలో అభివృద్ధి చెందినప్పటికీ, ఈ అభివృద్ధి అన్ని తరగతుల ప్రజలకు లభించడం లేదు' అని అన్నారు.

వ్యవసాయక, పారిశ్రామిక పురోగతిని త్వరితం చేయాలని శ్రీ జగ్జీవన్‌రామ్ అన్నారు దేశం అర్థికంగా బలంగా లేనంత వరకు బైటనుండి వచ్చే దుర్వాకమణను తట్టుకొని నిలబడటం సాధ్యంకాదు అన్నారు.

భారతదేశంలో భిన్నత్వం ఉన్నప్పటికీ స్వల్పవిషయాలను మరచి ప్రజలు ఐక్యంగా వుండాలని అన్నారు

శ్రీ పేళ్ళకూడు గోపీకృష్ణ ఏప్రిల్ 8 న భారత రెడ్‌క్రాస్‌సంస్థ మద్రాసురాష్ట్ర శాఖ కార్యాలయంలో, 26 వ మారు రక్తదానం గావించారు.

పార్లమెంటు సభ్యుల టెలిఫోన్ సంభాషణలు

సి ఐ డి.లుదొంగగావింటున్నట్లు లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

తమ టెలిఫోన్ సంభాషణలను దొంగతనంగా వినడం సాగుతున్నదని నేడు లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు ఫిర్యాదు చేశారు.

కొంతమంది ప్రతిపక్షసభ్యుల టెలిఫోనులను దొంగతనంగా వినవలసిందిగా హోం శాఖవారు తమ శాఖను కోరారన్న ఆరోపణను పార్లమెంటరీ వ్యవహారాల కమ్యూనికేషన్సు శాఖలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నిరాకరించారు

ఆయన మరికొన్ని ప్రశ్నలకు సమాధాన

(మిగత 2 వ పేజీలో)

భారత్‌లో తయారు చేస్తూన్న కార్బైన్ మరతుపాకి

న్యూఢిల్లీ ఏప్రిల్ 12

సైన్యంలో ప్రస్తుతం వాడుకలోవున్న కార్బైన్‌స్టెన్ మరతుపాకి స్థానంలో మన దేశంలోనే తయారవుతూన్న "సెల్ఫ్‌కార్బైన్" మరతుపాకిని ప్రవేశపెడుతున్నామనీ, ఇది మునుపటిదానికన్నా మేలయినదనీ, రక్షణ శాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో శ్రీ యమ్.ఆర్ కృష్ణ అడిగినప్రశ్నకు జవాబు చెబుతూ తెలిపారు.

సైన్యాలకు ఇవ్వదలచిన ఆయుధాల స్థానంలో కొత్త ఆయుధాలనుసరవరాచేయడం దశలవారీగా జరుగుతున్న దన్నారు.

మల్దా జిల్లాలోని భారత - పాక్ సరిహద్దు ప్రాంతాలలోనికి మరో మూడు నెలలవరకు పశువులు పోరాదని జిల్లా మెజిస్ట్రేటు ఉత్తర్వు లిచ్చారు.

అమెరికా విమానాలు ఇస్తుందనే ఆశలేదని వెల్లడి

లోక్‌సభలో శ్రీ చావన్ సమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

అమెరికానుంచి ఎఫ్ 104-బి ఫైటర్ విమానాలు భారతదేశానికి లభించే ఆశలేదని నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో భారత రక్షణమంత్రి శ్రీ వై బి చవాన్ వెల్లడించారు

ఎఫ్ 5 ఎ సూపర్‌సాబిర్ విమానాలు భారతదేశానికి ఇతరంజ్యలో కావలసి వుంటాయని అమెరికన్ ప్రభుత్వానికి తెలియజరచామనీ, వారి ఆలోచన ఏమిటో తెలుసుకొనడానికై వేచి వున్నామనీ నేడు లోక్‌సభలో రక్షణమంత్రి శ్రీ వై. బి చవాన్ అన్నారు.

అమెరికానుంచి ప్రభుత్వం ఎటువంటి విమానాలను కోరిందని శ్రీ వై. ఎస్. జాదవ్, పీ సి జాదవ్ మొదలయిన వారడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

ఇటీవల తాను అమెరికా వెళ్ళినప్పుడు ఎఫ్ 104 బి ఫైటర్ విమానాలు ఏ సంఖ్యలో కావాలో కూడా చెప్పామని ఆయన అన్నారు

అమెరికా విమానశాఖ అధికారులంతో ఈ విషయం సమగ్రంగా చర్చించాను. వారు మన కోరికకు జౌనూ కాదూ అని కూడ చెప్పలేదు నేను అమెరికా విడిచినప్పటి స్థితి అది. ఇప్పటికీ అదేస్థితి బహుశా వారి మనకిష్టమనే అనుకోవచ్చు.

"అయితే శత్రుదాంబర్లను అడ్డగించే బంబరు ఫైటర్ విమానాలు మనకి కావాలి. వాటికోసం సోవియట్ ప్రభుత్వంతో రాయబారాలు నడిపాము. సోవియట్ ప్రభుత్వం మూడు స్క్వాడ్రన్ల మిగ్‌ఫైటర్ విమానాలను సరఫరా మార్పులు చేసిన వాటినే ఇవ్వడానికి అంగీకరించింది. ఈ ఏడాది అవధునాటి కవి మనకు అందుతాయి.'

హెచ్ ఎఫ్ 24 విమానాల వృత్తి పెంచడం గురించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ సహాయమంత్రి ఎ వీం థామస్ ఇల్లా అన్నారు.

"ఇటీవల మన దేశానికి వచ్చిన అమెరికను నిపుణుల బృందం మంచి వేగంగల ఫైటర్ విమానాల సరవరాను గురించి గాని, అటువంటివాటి ఉత్పత్తిని గురించిగానిమాట్లాడి వుండలేదు. హెచ్ ఎఫ్. 24 విమానాలఉత్పత్తి పర్యాట్లను గురించీ, దాని నింకా పెంచే టందుకూ వలసిన సహాయం గురించీ మాత్రమే తమ నివేదికలో వ్రాశారు.

ఆ నివేదికను పరిశీలించడం జరిగింది. హెచ్ఎఫ్ 24 విమానాల వృత్తి నెక్కువ చేసేటందుకు కావలసిన యంత్రాల కోసమూ

(మిగత 2 వ పేజీలో)

అమెరికాను సమర్థించబోయిన విల్సన్‌కు చుక్కెదురు

తన పార్టీ కార్యకర్తల సభలో హేళనకు గురయిన దుస్థితి

లీడింగ్, ఏప్రిల్ 11

వియత్నాంలో అమెరికా విధానాన్ని సమర్థించబోయిన బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్‌కు తనలేబర్ పార్టీ కార్యకర్తల సమావేశంలోచుక్కెదురయింది

అమెరికాను సమర్థించటం ప్రారంభించే సరికి సమావేశానికి హాజరయిన పలువురు కేకలువేసి, విల్సన్‌ను గేలిచేశారు.

ఉత్తర వియత్నాంలో అమెరికా దారుణ కృత్యాలకు పాల్పడుతున్నదని పార్టీ కార్యకర్తలలో ఒకరు విగరగా అన్నారు.

అంతటితో సమావేశనిర్వాహకులు అతనిని బయటికి నెట్టి చదివికి ప్రయత్నించారు

"అతనిని వదలి పెట్టండి, కూర్చోపెట్టండి' అని విల్సన్ కోపంగా అరిచారు.

ఆ తర్వాత విల్సన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, "అమెరికా చేసిన సూదనకు ప్రతి ఒక్కరూ హర్షిస్తారు. దానిని ఆమోదించుతారు. అమెరికా చెబుతున్న సంప్రదింపులలో ఉభయ వియత్నాంలు, చైనా, ఫ్రాన్స్, అమెరికా, రష్యా, బ్రిటన్‌లు పాల్గొనాలి' అన్నారు.

వియత్‌కాంగ్ మాపేమిటని ఒక కార్యకర్త బిగ్గరగా అడిగారు

విల్సన్ మాట్లాడిన గంట సేపటిలో పలు సార్లు ఆయనకు అడ్డుసవాళ్లు ఎదురయ్యాయి. హేళన పూరితమైన కేకలు, వ్యాఖ్యలు ఎదురొచ్చాయి. ఇంకా కొంచెం సేపటికి సమావేశం ముగుస్తుందనగా కార్య నిర్వాహకులు ఒక కార్యకర్తను సమావేశం హాలు నుంచి బయటికి పంపించారు.

సమావేశం అనంతరం లేబర్‌పార్టీ ప్రతినిధి ఒకరు పత్రికల వారితో మాట్లాడుతూ, జాన్సన్‌తో సంభాషణలకు ఈ వారంలో విల్సన్ వాషింగ్టన్ వెళ్ళగలరని అన్నారు. విల్సన్ ఎక్కువసేపు. దేశ అంతరంగిక సమస్యల గురించే మాట్లాడినారని, వియత్నాం సమస్య ప్రస్తావన్‌కు వచ్చేవరకు సమావేశం ప్రశాంతగానే జరిగిందని చెప్పారు.

ఆ ప్రస్తావన గురించి తాను చాలా ఆతురత చెందుతున్నానని అన్నప్పుడు అమెరికా మాట యేమిటని ఒక కార్యకర్త అడ్డు ప్రశ్న చేశాడు

బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక డైలీ, వర్కర్‌లాగా ఏక పక్ష వైఖరిని అవలంబించడం గాక, తాను విభాన్ని మాట్లాడుతున్నానని విల్సన్ అన్నాడు.

డైలీ వర్కర్ చెబుతున్నట్లు ఏదో ఒక పక్షంగాక, వియత్నాంలో ఉభయపక్షాల ప్రజలూ బాధలకు గురవుతున్నారు. వియత్నాంలో, యావత్తు ఆగ్నేయాసియాలో శాంతిని పాడించే వరకు ఈవిషమస్థితిఅంతంకాదు"అనిచెప్పాడు.

తపాలా బిళ్ళలపై హిందీలో ముద్రణ

న్యూఢిల్లీ: ఏప్రిల్ 12

హిందీ అధికార భాష కావడంవల్ల, భారతీ తపాలాబిళ్ళలన్నిటిపైనీ, హిందీ దేవనాగరి లిపితోకూడా వివరణ ముద్రించడం సాధ్యమయినంతత్వరలో జరుగుతుందని, కమ్యూనికేషన్‌శాఖ ఉపమంత్రి శ్రీ వి. భగవతి నేడు లోక్‌సభలో తెలిపారు

ఆస్ట్రేలియా ప్రధానికి 10 మంది ఆంగ్లికన్ బిషప్‌ల విజ్ఞప్తి

సిడ్నీ, ఏప్రిల్ 11

వియత్నాంలో యుద్ధ విరమణ సాధనకు సంప్రదింపులు ప్రారంభం కావడానికి ఆస్ట్రేలియా ప్రధాని తన పలుకుబడిని వినియోగించాలని 10 మంది ఆంగ్లికన్ బిషప్‌లు నేడు ప్రధాని రాబర్టుమెంజీస్‌ను కోరారు.

ఇంతకుముందు 18 గ్రుప్పు బిషప్‌లు వ్రాసిన లేఖకు సమాధానం యిస్తూ ఉత్తర దక్షిణ వియత్నాందేశాల వైఖరులు బాగోగుల గురించి ప్రచారం చేయటం మన అభిమతం కాదని అయిదుగురు బిషప్‌లు తమ సంతకాలు చేసిన లేఖ వ్రాశారు.

ఈ ప్రాంతంలో పట్టణాలుకూడ పరిహద్దులు దాటివచ్చి గ్రామాలను దోచుకోవడం, పశువులను ఎత్తుకు పోవడం మొదలయినవి జరుగుతున్నాయి. ఇది పెద్దఎత్తుదాకీ వాంఛిగా ప్రయోగ శిక్షణనిస్తున్నారు.

ఈ ప్రాంతంలో పట్టణాలుకూడ పరిహద్దులు దాటివచ్చి గ్రామాలను దోచుకోవడం, పశువులను ఎత్తుకు పోవడం మొదలయినవి జరుగుతున్నాయి. ఇది పెద్దఎత్తుదాకీ వాంఛిగా

మెరైన్ డీసెల్ ఇంజన్ ఫ్యాక్టరీ నిర్మాణ స్థలం

విశాఖకు కొచ్చిన్‌పోటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

నౌకలకు ఉపయోగించే మెరైన్ డీసెల్ ఇంజన్ల ఫ్యాక్టరీ నిర్మాణస్థలం విషయంలో విశాఖపట్నం, కొచ్చిన్‌ల రెండూ ఆలోచనలో వున్నాయని రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ ఎ యం. థామస్ నేడు లోక్‌సభలో తెలిపారు.

ఈ ఫ్యాక్టరీని ఒక పబ్లిక్‌అండర్‌టేకింగ్ సంస్థ సహకారంతో నిర్మిస్తారు.

నేషనల్ టుబాకో కంపెనీ విజయవాడ బ్రాంచి సమ్మె

ఇతర ప్రాంతాలలో కూడా సమ్మె ప్రారంభిచాలని విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 12

నేషనల్ టుబాకో కంపెనీ, విజయవాడ బ్రాంచిలో ఈ రోజు ఉదయం నుండి కార్మికులు సమ్మె ప్రారంభించారు గత 23 రోజులుగా ఈ కంపెనీకి చెందిన వివిధ బ్రాంచీల కార్మికులు సాగించుతున్న సమ్మెలో భాగంగా ఈ సమ్మె ప్రారంభమైంది

ఈ సందర్భంలో జరిగిన సభలో పేరుపడ్డ నేషనల్ టుబాకో కంపెనీ మానేజిమెంటు మొండివైఖరిని విమర్శించారు తీవ్రవాదసత్వర పరిష్కారానికి ప్రభుత్వం తక్షణం చర్య తీసుకోవలసినదిగా కోరారు వెంటనే కొవ్వూరు, రాజమండ్రి, విశ్వాలు లోని కార్మికులు కూడా సమ్మెకు పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు

కూచ్ బీహార్ సరిహద్దు వివాదంపై ఒప్పందం

తూర్పు పాక్, పశ్చిమబెంగాల్ ప్రభుత్వ కార్యదర్శుల ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 11

పశ్చిమ బెంగాల్, తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వాల కార్యదర్శుల స్థాయిలో రెండు రోజులుగా ఢాకాలో జరుగుతున్న సమావేశం నేడు ముగిసింది.

వారు ఉభయుల మధ్య కుదిరిన ఒప్పందాన్ని నేడు పత్రికలకు విడుదలచేశారు. ఈ ఒప్పందం మే మొదటి తేదీ నుండి అమల్లోకి వస్తుంది.

ఈ ఒప్పందం మేరకు ఉభయదేశాలకు సంబంధించి యితర భూభాగాల్లోవున్న లంకలకు వెళ్ళే ఆయా దేశాల అధికారులకూ, పౌరులకూ ప్రయాణ అనుమతి లభిస్తుంది.

ఉభయదేశాల పాస్‌పోర్టుల ఆధారంగా వారికి 'ఎ' తరగతి వీసా పత్రాలు యిస్తారు. చెక్‌పోస్టులవద్ద వారి ప్రయాణాన్ని అనుమతించే పద్ధతిని సరళం చేయడం జరుగుతుంది.

ఈ ఒప్పందానికి తుది రూపునేలాలు దిద్దేటందుకు యీ నెల 17 వ తేదీన తీస్తాలిగా వద్ద కూచ్ బీహార్, తూర్పుపాకిస్తాన్ దివ్యూటి కమిషనర్ల సమావేశం జరుగుతుంది

కూచ్ బీహార్, రంగపూర్, కూచ్‌బీహార్-జల్పాయ్‌గురి-దినాజ్‌పూర్ సరిహద్దులనుండి ముందుకు వచ్చిన ఉభయ దేశాలవారు తమ తమ సరిహద్దుల్లోని చెక్ పోస్టులకు పునఃసంహరింప బడతాయి.

ఈ ఒప్పందాన్ని ప్రతి మూడు మాసాలకు ఒకసారి ఉభయ పక్షాల అధికారులు సమావేశమై పునస్సమీక్షించుతారు.

కంజర్‌కోట ప్రాంతంలో ప్రశాంత పరిస్థితి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

కంజర్‌కోట సరిహద్దు ప్రాంతంలో పరిస్థితి ఈ రోజు కూడా ప్రశాంతంగా వుందని రక్షణ శాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. గత శుక్రవారం పారదాన్ గస్తీ కేంద్రంపై పాకిస్తాన్ దాడిచేసిన తరువాత అలాంటి సంఘటనలు తిరిగి యేమీ జరుగలేదని ఆయన తెలిపారు. కేంద్రహోం మంత్రి శ్రీ యల్ నందా యీ రోజు ప్రధాని శాస్త్రిని కలుసుకొని కచ్ ప్రాంతంలోని పరిస్థితిపై సంభాషించారు.

ఇంజన్ డ్రైవర్‌కు అశోకచక్ర బిరుదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

ఇటీవల ఒకరైలుప్రమాదాన్నితప్పించడంలో అసువు అర్పించిన ఇంజన్ డ్రైవర్‌కు రెండవ తరగతి అశోకచక్ర బిరుదును భారతరాష్ట్రపతి ఇస్తారు ఇంకా యిదరు డ్రైవరకు ఒక ఫైర్‌మన్‌కు యీ బిరుదులు ఇస్తారు

అస్సామ్ సరిహద్దుపై గోల్‌పారావద్ద పాక్ సేనల కేంద్రీకరణ

గౌహతి, ఏప్రిల్ 11

అస్సాం తూర్పు పాకిస్తాన్ సరిహద్దులలో గోల్‌పారా - ధూబ్రీ రంగం 150 మైళ్ళ పొడుగునా పాకిస్తాన్ తన సేనలనూ, ఆయుధాలనూ (స్థానిక మిలిషియా) సమీకరిస్తున్నదనీ ఇండియా పాకిస్తాన్ రంగంలోని కరీంగంజ్ రంగంలో శాంతి అనేది అంతంత మాత్రంగానే వున్నదనీ ఇక్కడ అధికారుల నుంచి తెలియవస్తుంది.

గోల్‌పారా - ధూబ్రీ రంగంలో వరుసగా అలలలో కందకాలు తవ్వి, బంకర్లు నిర్మించారు ఒకప్పుడు చాలదట్టంగా వున్న సరిహద్దు అడవి సంతరూ కొట్టేసి పాకిస్తాన్ సైన్యాల స్వేచ్ఛా సంచారానికి అనువుచేయబడింది.

ఈ రంగం పొడుగునా పాకిస్తాన్‌లోవున్న గ్రామాలలోని ముస్లిమేతర జనాభాకాన్ని తొలగించి తటియాలను (భారత దేశంనుంచి వలసవచ్చినవారిని) అక్కడ పెట్టారు చాలా ఏళ్లుగా అక్కడవుండి ఆ ప్రాంతాల అనుపానులన్నీ ఎరిగిన భటియాలకు అనుగ్రహ ఇక్కడ భారీగా ఇవ్వబడుతున్నాయి.

తేనెమనసులు

తారల పరిచయం :

ఈ చిత్రంలో నటించిన ముఖ్యనటీనటులు తాడేపల్లి గూడెంలో మూడు ఆటలకు, తణుకులో మ్యాట్నీ, మొదటి ఆటలకు మీకు పరిచయం చేయబడతారు.

మీ ఆశీర్వాదాన్ని ఆకాంక్షించే...

నేడు 13-4-65 తాడేపల్లిగూడెం రేలంగి చిత్రమందిర్ పద్మశ్రీ - తణుకు

రేపు 14-4-65 బాబూ మూవీస్ శ్రీఫిలింస్ ఏలూరు శ్రీ గోపాలకృష్ణ టాకీస్

విశాలాంధ్ర

జాన్‌సన్ మోసపుటెత్తు

ప్రపంచంలోని ప్రతి విషయాన్ని డాలర్లలో లెక్కగట్టడం అమెరికా మార్కు నాగరికతలక్షణం. అధ్యక్షుడు జాన్సన్ దక్షిణ వియత్నాం స్వాతంత్ర్యం విలువ వంద కోట్ల డాలర్లని లెక్కవేశారు. ఎందుకంటే, ఆగ్నేయాసియాలో తాను చెబుతున్న ప్రకారం శాంతి ఏర్పడితే, ఉత్తర వియత్నాంతో సహా ఆగ్నేయాసియా ప్రాంత దేశాల అభివృద్ధికి అంత మొత్తం సహాయం చేస్తానన్నారు.

వందకోటు కాదుకదా, అమెరికా సర్వైశ్వర్యమూ, దాస్యవిమోచనానికి పోరాడుతున్న ప్రజల స్వాతంత్ర్య పిపాసను తిరస్కరించడంద్వారా భారత ప్రభుత్వం ఇప్పటికే స్వతంత్రదేశాలలో అప్రతిష్ఠ పాలయింది.

"సూయజ్ కాల్వసంక్షోభంలో ఈజిప్టుపై బ్రిటన్ దాడిని నిర్ద్వంద్వంగా ఖండించిన నెహ్రూ నాటి భారత దేశానికీ నాపాం బాంబులతో విషవాయు ప్రయోగంతో లక్షలాది వియత్నామ్ స్వాతంత్ర్యవీరులను అమెరికా పొట్టపెట్టుకొంటున్నప్పటికి నోరుమెదల్పడానికి జంకుతున్న నేటి భారత దేశానికి గలతేడా ప్రపంచ ప్రజలు గమనిస్తూనే వున్నారు.

అమెరికా ఇచ్చే డాలర్లు భారత ప్రభుత్వం పోటిని మూయించగలవు కాని భారత ప్రజల నోరు నొక్కలేవు.

వియత్నాంలో అమెరికా కిరాతకత్వాన్ని ఖండిస్తూ తమస్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న వియత్నాం ప్రజలపట్ల భారత ప్రజలు యెల్లెత్తి సంఘీభావం ప్రకటిస్తారని ప్రజల ఈ సంఘీభావ వాంఛ భారత ప్రభుత్వానికి కూడా అనుల్లంఘనీయం కాగలదని ఆశిస్తున్నాము

దేశంలో మందుల పరిశ్రమ

జాతీయం చేయాలని శ్రీ మీనన్ ఉద్ఘాటన

బొంబాయి, ఏప్రిల్ 11

దేశ శ్రేయస్సు సాధనలోమందుల పరిశ్రమలకుగల ప్రాముఖ్యందృష్ట్యా ఆ పరిశ్రమను జాతీయం చేయాలని మాజీరక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ వే డిక్కడ అన్నారు.

మహారాష్ట్రా స్టేట్ ఫార్మా స్యూటికల్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో శ్రీ మీనన్ ప్రసంగిస్తూ, మందుల అమ్మకం వర్తకుల ద్వారా జరగవచ్చునని, అయితే మందుల ఉత్పత్తి మాత్రం సహకారం కావాలనిఅన్నారు. కనీస ప్రాణరక్షణకు అత్యవసరంగా ఉపయోగించే ముఖ్యమైన మందులైనా జాతీయం చేయబడాలని అన్నారు.

దేశంలో మందుల పరిశ్రమ ప్రాథమిక దశలోనే వుంది. అది ఇంకా ఒక క్రమపద్ధతిలో కూడా ఏర్పడలేదు అని శ్రీ మీనన్ అన్నారు

ఈ పరిశ్రమకు చెందిన కంపెనీలలో చాలా వరకు విదేశీయుల ఆధ్వర్యంలోనే వున్నాయని, భారతదేశం మందులను పెకేజీ చేసే ఒక కేంద్రంగా మాత్రమే ఉపయోగపడుతూ వుందని అన్నారు.

మందుల పరిశ్రమలలో పనిచేసే కార్మికుల కొరకు వేతన సంఘం నియమించాలనే డిమాండును శ్రీ మీనన్ ప్రస్తావించి, వేతన సంఘాన్ని నియమించాలనే కోర్కె చాలా కనీసపు కోర్కె అని, ఆ కనీస డిమాండును ఏ నిజాంలో పనిచేస్తున్న కార్మికులైనా కోరతారని. ఆ దేశీ క్రియాశీలమైన డిమాండు మాత్రమేమీ కాదని అన్నారు. దేశంలోగల మందుల పరిశ్రమలలోపనిచేస్తున్న కార్మికుల వేతనాలు చాలా తక్కువగా వున్నాయని శ్రీ మీనన్ అన్నారు.

ఉభయ కమ్యూనిస్టు పార్టీలను నిషేధించాలట

ఐ. యన్. టి. యు. సి. నాయకుని ఉక్రోషం

బొంబాయి, ఏప్రిల్ 11

ఉభయ కమ్యూనిస్టు పార్టీలను నిషేధించాలని అఖిలభారత నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి వి. శ్రీరామానుజం కేంద్ర ప్రభుత్వానికి సూచనయిస్తూ, కమ్యూనిస్టుపార్టీలోని విభేదాల మాస్కో పెకింగ్ విభేదాల పరిణామం ఏర్పడ్డవంటూ, ఆ రెండు దేశాలలో విభేదాలు తొలగినపుడు ఈ రెండు పార్టీలూ ఐక్యంగాగలవని అన్నారు.

భారతకంగా అశ్రమలయిన వారి పునరావాసానికి నెహ్రూ పేరిట సమగ్ర పథకాన్ని కేంద్రం తయారు చేస్తున్నదని ఆరోగ్యశాఖ వార్షిక నివేదిక తెలుపుతోంది.

సహకార మార్కెటింగ్ సంస్థలలో జరుగుతున్న కుంభకోణాలు

సహకారం - సమాజవికాస కేంద్రాల పద్దుపై లోక్‌సభలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి వీరమాచినేని విమలాదేవి విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

పరిపాలకవర్గ పార్టీవారి చేతులలో ఉన్న సహకారం మార్కెటింగ్ ఫెడరేషన్‌లలో అంకులేని అవినీతి. లంచగొండితనం, అక్రమాలు జరుగుతున్నాయనీ, వీటిపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలనీ కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి వీరమాచినేని విమలాదేవి లోక్‌సభలో సమాజ వికాస కేంద్రాలు, సహకారం పద్దుపై ప్రసంగించుకూ అన్నారు.

ఈ నెల 7 వ తేదీన ఈ పద్దుపై జరిగిన చర్చలో మాట్లాడుతూ శ్రీమతి విమలాదేవి ఇంకా ఇలా అన్నారు :

[ప్రసంగాన్ని క్లుప్తంగా రోగడ యిచ్చాం. పూర్తి పాఠం దిగువ యిస్తున్నాము.]

"మన దేశంలో సమాజ వికాస కేంద్రాలు ప్రారంభమై 13 సంవత్సరాలు కావస్తోంది. ఇప్పుడు మన దేశమంతా పంచాయతీరాజ్ సంస్థలు ఏర్పడి పనిచేస్తున్నాయి. ఈ పంచాయతీరాజ్ లక్ష్యాలతో నేను ఏకీభవించుచున్నాను. కాని, 13 సంవత్సరాల అనుభవాన్ని చూస్తే మనం సరియైన మార్గంలో పయనించడం లేదని మాత్రం స్పష్టమవుతూంది.

పంచాయతీరాజ్ లక్ష్యంలో అసలేకివి. దురదాసు నిర్మూలించడం. సాధ్యమైనంత త్వరగా గ్రామీణ ప్రజలకు కావలసిన సహాయాన్ని అందించడం ప్రధాన ఉద్దేశ్యం. కాని 13 సంవత్సరాల అనంతరం పరిగ్గా అందుకు విరుద్ధమైన విషయాలను వింటున్నాము.

ముందు పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికల గురించి చూదాం. అన్నిరాష్ట్రాలలోను ఇవి ఒకే విధంగాలేవు. ఒక రాష్ట్రంలో ఇవి యించుమించు ప్రత్యక్ష ఎన్నికలవలె ఉన్నాయి మరికొన్ని రాష్ట్రాలలో పరోక్ష ఎన్నికలవలె జరుగుతున్నాయి. మా రాష్ట్రంలో పరోక్ష ఎన్నికలే జరుగుతున్నాయి. ఒకసారి ఎన్నికలు ముగిసి పంచాయతీ సభ్యులను ఎన్నుకొన్న తరువాత పంచాయతీ రాజ్ పని ఇక ముగిసినట్లే. ప్రేక్షకులు ఇక ఒక గొప్ప నాటక ప్రదర్శనను చూస్తారు. ఎన్నికలు అయిపోయిన తోడనే పంచాయతీ బోర్డు సభ్యుల అమ్మకం-కొనుగోలు ప్రారంభమవుతుంది. సభ్యులను అపహరించుకొనే కూడా వీరిని ఎక్కడో దాచివేస్తారు. ఎన్నికల రోజుకు తీసుకొనివచ్చి హాజరుపరుస్తారు. ఇక జిల్లా పరిషత్తు ఎన్నికల మతంగం మరీ గమ్మత్తుగా ఉంటుంది. పంచాయతీ సమితి అధ్యక్షులను ఎరుపుల మందవలె ఎక్కడో ఒక మారుమూలకు తోలి ఉంచుతారు. పోలీసులుబందోబస్తు చేస్తారు. చివరకు ఎన్నికల తరంగం తమవుతారు.

నీకరుడు: ఈ అపహరణ వ్యవహారాలు చాలా జరుగుతున్నాయి అందుచేత మంత్రి జాగ్రత్తగా ఉండాలి.

శ్రీమతి విమలాదేవి: పుడుపులనే అపహరిస్తున్నారు. ప్రాణాలు కాదు.

నీకరుడు: నేను శ్రీమ గురించి మాట్లాడలేదు. పుడుపులను అపహరించుకున్న విషయమే చెబుతున్నాను.

శ్రీమతి విమలాదేవి: పుడుపులనే ఎత్తుకుపోతున్నారు, ఎన్నికలకోసం కొనివేస్తున్నారు.

ఓట్లు కొనుగోలు

ఇక ఈ పరోక్ష ఎన్నికలలో అసలు పెరుగుతున్న డబ్బు అంతు లేకుండా ఉంది. ఈ పంచాయతీ సమితులకు, పంచాయతీలకు, అధ్యక్ష ఎన్నికలు అయి పోయిన తరువాత ఈ ఎన్నుకోబడిన వారు ప్రజలకు ఎట్టి బాధ్యత వహించడం లేదు అనుకుంటే వీరు ప్రత్యక్షంగా ఎన్నుకోబడితే గనుక, వీరు గనుక ప్రత్యక్షంగా ఎన్నుకోబడితే ప్రజలపట్ల కొంత భయమైనా ఉంటుంది. తమ బాధ్యతను కొంతైనా నెరవేర్చుతారు. కాని ఈ ఎన్నికలలో ఓడ్లను కొంటారు. ఎన్నికయిన వారు తమ పదవులను ధనార్జనకు ఉపయోగించు కోవడంలో ఏమీ తప్పులేదని అనుకుంటారు. అది తమన్యాయమైన హక్కుగా కూడా భావిస్తారు. ఎందుకంటే తాము ఎన్నికకావడానికి డబ్బు ఖర్చుపెట్టారు. సభ్యులను కొనడానికి డబ్బు ఖర్చుపెట్టారు. అందుచేత సమాజ వికాస కేంద్రాలకు కేటాయించిన నిధులలో కొంతభాగం ఈ విధంగా స్వాహా చేయబడుతుంది.

మహారాష్ట్రా ఆదర్శం

మహారాష్ట్రలో ఎన్నిక పద్ధతి చాలాబాగుందని విన్నాం. దేశమంతటా ఒకేరకమైనఎన్నిక పద్ధతి ఉండాలని నేను కోరుతున్నాను. మహారాష్ట్రసమితులకు జిల్లా పరిషత్తు సభ్యులకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాలి. అటికి 90 పంచాయితీలు అనీతికి అలవాలంగా ఉన్నట్లు నిధులను దుర్వినియోగపరుస్తున్నట్లు స్పష్టమవుతూంది. ఈ విషయంలో ఆడిటర్ జనరల్ నివేదికలో నేను ఏకీభవిస్తున్నాను పంచాయతీబోర్డు నిధులు దుర్వినియోగమవుతున్న ఉదంతాలను ప్రభుత్వదృష్టికి తెచ్చి కఠినచర్యలు తీసుకొనేటట్లు చేయాలి. కాని పరిపాలకవర్గపార్టీ సభ్యుల చేతుల్లో పంచాయితీలు ఉంటే, వారు ఏమిచేసినా చెల్లిపోతోంది వారి అకార్యాలను కప్పిపుచ్చుతున్నారు.

కాని ప్రతిపక్ష సభ్యులచేతుల్లో ఉన్నపంచాయతీలపై మాత్రం వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. అందుచేత ఈ విషయాలపై...

శ్రీ రంగా: ఒక విచారణ కమిషన్ నియమించాలి.

శ్రీమతి విమలాదేవి: అవును. కేంద్ర స్వతంత్రమైన విచారణ కమిషన్ నియమించి ఈ అవకతవకలన్నిటిని విచారించాలి.

రైతాంగం అవస్థలు

నేను మరొక విషయాన్నికూడా సభవారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. అది వివిధ జిల్లాలమధ్య సమన్వయలోపం గురించి. ఎరువులు, అప్పులు, మంచి విత్తనాలు మున్నగు వాటిని సంపాదించుకొనడానికి వల్లెటూళ్ళలోని రైతాంగం అనేక అవస్థలు పడుతున్నారు. వారు దరువులేనివారు. వారికి తగు విధంగా రోడ్డులు. వారు తాలూకా ఆఫీసుకు వెడతారు. అక్కడ పంచాయతీ సమితి ఆఫీసుకు వెళ్ళవలసిందని చెబుతారు. సమితి ఆఫీసునుండి జిల్లా సమితి ఆఫీసుకు వెళ్ళమంటారు. అతడువాత మార్కెటింగ్ ఫెడరేషన్‌కు వెళ్ళమంటారు. ఇలా ఈ విధంగా ప్రదక్షిణాలు చేయాలి. దీనినిబట్టి వివిధ సంస్థల మధ్య సమన్వయం లేదని స్పష్టమవుతుంది. పరిపాలకవర్గ పార్టీవారి చేతులలో ఉన్నవి అనేక మోసాలకు గురి అవుతారు. ఇందుకు ప్రత్యేకంగా దళారీలు ఏజంట్లు ఏర్పడి ఈ పనులు చేసి పెడతామని వస్తారు. డబ్బు కాజేస్తారు రైతులు పేదప్రజల నిస్సహాయ స్థితిని అవకాశంగా తీసుకొని దోచుకుంటారు.

ఈ ఆఫీసులో కాగితాల మీద జరిగే పని ఎంత తలమునకలుగా ఉంటుందంటే ఉద్యోగులు వ్యవసాయదారులకు ఇతరవృత్తులవారికి ఎటువంటి సలహాలు యివ్వలేక పోతున్నారు. అందుచేత కాగితాల వ్రాతనపని తగ్గించాలి. వ్యవసాయదారులకు అవసరమైన సాంకేతిక సలహాలియివ్వాలి.

అంతులేని దుబారా

కోళ్ళపెంపకం, పందుల పెంపకం, మత్స్య పరిశ్రమ మున్నగు వాటికి పెద్ద మొత్తాలు ఖర్చు అవుతున్నాయి. ఇటువంటి నానారకాల పనులమీద డబ్బు వ్యయం చేసి వరితాలు ఏమీ సాధి దలేక పోయేదానికంటే వ్యవసాయానికి ముడిగునీటి పారుదలకు ఇరిగేషన్‌కు పథకరచనకు ఎక్కువ ప్రాధాన్యం యివ్వాలి.

ఈ అన్ని విషయాలలోను ఎంత దుబారా జరుగుతుందో నేను వేరే చెప్పనవసరంలేదు జీపుల విషయం ఒక్కటే చెబుతాను. ఈ జీపుల దుర్వినియోగం కుంభకోణం దేశమంతటా చాలా గందరగోళంగా ఉంది. ఈ దుర్వినియోగం మంత్రి దృష్టికి. ఇంతవరకు రాలేదుంటే ఇప్పుడు నేను తీసుకొని వచ్చిన దాని ఫలితంకూడా ఏమీ లేదనిపిస్తోంది.

శ్రీ హెచ్. ఎ. కామత్: జీపుల గురించిన పాఠ మంతకోణమా? కొత్త మంతకోణమా?

శ్రీమతి విమలాదేవి: సమాజ వికాస కేంద్రాలసమాజంలో అట్టడుగునపడివున్నవారికి ఏమీ కొడ్డటంలేదు.

శ్రీ రంగా: ఆ మాట వాస్తవం.

శ్రీమతి విమలాదేవి: భారతదేశంలో ఉన్న భూమిలో ఎక్కువ భాగాన్ని కౌలుదార్లు సాగు చేస్తున్నారు. అన్ని రాష్ట్రాలలోను కౌలుదారీ రక్షణ చట్టాలను తీసుకొనివచ్చారు. కాని ఈ చట్టాల మహిమవలన వారందరూ ఈనాడు రిజిష్టరుకాని కౌలుదార్లుగా ఉండిపోయారు. కనీసం వారు కౌలుదార్లుగా నమోదుకాలేదు ఎక్కువమంట వందిందడానికి మంచి విత్తనాలు ఎరువులు, అప్పులు, మొదలైనవి తెచ్చుకోవాలంటే కౌలుదారుకు వీలులేకుండాఉంది.

కౌలుదార్ల నిస్సహాయస్థితి

ఎందుకంటే అతను భూకామందుకాదు గనుక భూసంస్కరణలని చెప్పబడే ఈ సంస్కరణలు జరిగిన తరువాతకూడా ఇటువంటి సౌకర్యాలు అతనికి కలగలేదు. ఏ వ్యవసాయదారునికి ఆ వ్యవసాయదారుని ఉత్పత్తి పథకం రయారుచేయడం వలన, కౌలుదారు, భూయజమాన్యం కల్గిన వారుకానందున ఈ విధంగా జరుగుతూంది. గైడు హౌజు భూస్వాములు కౌలుదారులకి ఎరువులు అందాయా? లేదా? అనే విషయం పట్టించుకోరు. ఎందుకంటే వారుబదివిషయం అతనికి అవకాశలేదు. పంటల హామీపై ప్రభుత్వం

(మిగతా 6 వ కాలం)

శ్రీ కారుమంచి స్మారక సభ

గుంటూరులో పలువురువక్తల జోహార్లు

గుంటూరు, ఏప్రిల్ 12

అద్యుదయ రచయిత కారుమంచి వెంకటేశ్వరరావు స్మారక సభ విశ్వ ఇక్కడ యువజనసంఘ కార్యాలయంలో జరిగింది. సభకు శ్రీ తుమ్మల వెంకటరామయ్య అధ్యక్షత వహించారు.

వెంకటేశ్వరరావుగారి రాజకీయ, సాహిత్య జీవితం గురించి. రచనల గురించి శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, ధనకుదరం వేంకటాచార్యులు, పి. హనుమయ్య, ఎ. వి. శర్మ, శశి, జె. సత్యనారాయణ, శ్రీకాంత్, శ్రీమతి విజాలక్షి ఉపన్యసించారు. శ్రీ వావిలాల కృష్ణమూర్తిగారు వెంకటేశ్వరరావుగారి రచనల పైఒకవ్యాసాన్ని చదివారు. శ్రీశర్మగారుఒక గేయాన్ని చదివారు.

తిరుగుబాటు తర్వాతో పాహిరిగంగలో కారుమంచి ప్రవేశించడం. ప్రజాశక్తి. దినపత్రికకు మూరి విరాళమియడంద్వారా అయిపూసిన త్యాగం, స్వయంకృషితో చిన్నరోధన సాగించడం, తాను నమ్మినదాన్ని నిష్కర్షగా చెబుతూ గుంటూరులో వివిధ సాహితీ కార్యకలాపాలకు ప్రోత్సాహమిస్తూ, ఇటీవల హఠాన్మరణం చెందిన కారుమంచి గుణగణాలను అధ్యక్షులూ తదితర ఉపన్యాసకులూ వివరించారు, కారుమంచి వెంకటేశ్వరరావుగారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ వక్తలు ప్రసంగించారు.

మిచిగాన్ సరస్సు ప్రాంతంలో తుపాన్

91 మంది మృతి

చికాగో, ఏప్రిల్ 12

మిచిగాన్ సరస్సు ప్రాంతంలో నిన్నరాత్రి సంభవించిన తుపాను వీరత్వం 91 మందికి పైగా మరణించారని, కొన్ని వేలమంది గాయపడ్డారని తెలుస్తున్నది.

మహిళా రచయితల సదస్సు

[6 వ పేజీ తరువాయి]

విరివిగా స్త్రీలు ముందుకు రావడం లేదు. ఇంకా జాగ్రదావస్థలోకి రాక నిద్రాజులైన వాళ్ళే ఎక్కువమంది ఉండడమే కదా దీనికి కారణం? వీళ్ళను మేలు కొలిపి తీరాలి? ఎలా మేలుకొలపడం? ఇదీ మరొక ప్రశ్న.

ఇన్ని ప్రశ్నల సమాహార రూపానికి ఒక దక్కని సమాధాన ప్రయత్నమే ఈ నెల 25, 26, 27 తేదీలలో హైదరాబాద్‌లో జరగబోయే అఖిలభారత రచయిత్రుల సమావేశ.

ఆదర్శాలు, ఆశయాలు.

1. నేం నాలుగు చెరగులా. అక్కడా అక్కడా వెదజల్లబడిన దక్కని రచనా వ్యాసంగం చేసే స్త్రీలను ఒకచోట చేర్చడం.

2. వాళ్ళవాళ్ళ రచనలలోని వైశిష్ట్యాలను ఎదుటి వాళ్ళకు అర్థమయ్యే తీరున, అందరికీ, అర్థమయ్యే ఏదో ఒక భాషను వాహికగా తీసికొని, చెప్పుకోగల్గే అవకాశం కల్పించడం.

3. వివిధ భాషలు మాట్లాడుతూ, విభిన్న నాగరకతల మధ్య మెలిగినా, మన ఆశయాలు ఆదర్శాలూ ఒకటే మనమంతా భారతీయ మహిళలం, మన రచనలు విరూపించే మూలతత్త్వం భారతీయ సంస్కృతి సుమా! అని సగర్వంగా చెప్పుకోగలిగే అవకాశం అందించడం.

4. రచనా వ్యాసంగంచేసే స్త్రీలు ఎదుర్కొనే సమస్యలేమిటో. ఆ సమస్యలకు పరిష్కార మార్గ మేటువంటిదో, అందరూ కూర్చుని, జ్ఞాన వృద్ధులైన పెద్దల సమక్షంలో చర్చించుకోవడం.

5. అలా చర్చించుకొన్న చర్చల సారాన్ని కార్యరూపంలో పెట్టడానికి వీలయ్యే పక్షంలో, రాబోయే తరాలకు మార్గదర్శకంగా ఉండే విధంగా, రచయిత్రుల సమాజ శాశ్వతమైన రూపాన్ని పొందడం.

ఇవన్నీ ఈరచయిత్రుల సమాజ ఆశయం కావడానికి వెనుక ఉన్న బలీయమైన కారణాలు. వీటిని గుర్తించి ఈ సమస్యను తన అధ్యక్షతలో జరపడానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి పూనుకొంటున్నది. ఇటువంటి వృష్టమైన, మనిశ్చితమైన ఉద్దేశాలతో, లక్ష్మీ పండిట్ జనపబడానికి అంగీకరించినామె. జనపబోయే సభలను, దేశంలో మొట్ట మొదటిసారిగా ఆంధ్ర ప్రదేశమే జనపబోవడం మనకు గర్వకారణం.

ఈ కృషికి, ఈ బృహత్కార్యానికి చేయూత నిచ్చి, అర్థికావసరాలను తీర్చడానికి, ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు ఉదారంగా పూనుకోవడం హర్షంతో చెప్పుకోవలసిన మాట.

ఆహ్వాన సంఘం

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి ఒక ఆహ్వాన సంఘం ఏర్పడ్డది. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి సతీమణి శ్రీమతి రామచంద్రమ్మగారు దీనికి అధ్యక్షురాలు, శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీదేవమ్మ, శ్రీమతి భానుమతి రామకృష్ణగారలు ఉపాధ్యక్షురాండ్రు. ఈ సందర్భంలో ఒక విషయం చెప్పకతప్పదు. ఆహ్వానితులైన రచయిత్రులకు సమ్మాన పూర్వకంగా, పొరోషిక రూపంలో, ఏదైనాయిచ్చి గౌరవించదలచుకొన్న శ్రీమతి భానుమతి రామకృష్ణగారి ఉదారత ప్రశంసనీయం.

ఈ మహాకార్యానికి ముందు వీలంనాటి. దీని నిర్వహణను భుజమీద వేసుకొని, దీనికి కార్యదర్శిత్వం వహించినామె శ్రీమతి ఉటుకూరి లక్ష్మీకాంతమ్మగారు. శ్రమదమాలకోర్చి, సభలు నిర్విఘ్నంగా, జయప్రదంగా జరగాలనే కోరికతో ఊరూరు తిరిగి ఈసదవిధానాలు సేకరించడం చెప్పుకోతగ్గ విషయం. ఇంకా దీనికి శ్రీమతులు నాయిని కృష్ణకుమారి, తురగా జానకిరాణి గారలు సహాయ కార్యదర్శులుగానూ, శ్రీమతులు ఇల్లిందల సరస్వతీదేవి, ఎల్లావజ్ఝల సీతాకుమారి, చంద్రమతీదేవి, రామలక్ష్మి, యోగివారెడ్డి, తీపర్ పాతేనా, శైలబాలాకమల్ గారలు సభ్యురాండ్రుగానూ, రాష్ట్రాయితమైనవనమోహన్ అడజేస్తున్నారు

ఏప్రిల్ 25 న జరగబోయే ఈ సమాజ్య ప్రారంభోత్సవాన్ని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ జనపబడానికి అంగీకరించినామె.

డిటెన్యూలను విడుదల చేయాలి

కేరళ కర్షకసంఘ తీర్మానం

తిరువూర్, ఏప్రిల్ 12

కేరళ కర్షక సంఘ సర్వసభ్య సమావేశం నేడిక్కడ జరిగింది. సమావేశంలో ఒక తీర్మానంచేస్తూ, డిటెన్షన్‌లోఉన్న రైతుసంఘ నాయకులను, పోటీ కమ్యూనిస్టులను విడుదల చేయాలని కోరారు. కేరళలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టేందుకు విమర్శించారు.

సమావేశానికి కమ్యూనిస్టుపార్టీ, పోటీ కమ్యూనిస్టుపార్టీలకు చెందిన ప్రతినిధులు ఉపన్యసించారు హాజరయ్యారు.

దేశంలో అత్యవసర పరిస్థితినితొలగించాలనీ, కేరళలో దట్టబద్ద రేషనింగ్ ప్రవేశపెట్టాలనీ కోరుతూ తీర్మానం ఆమోదించారు

వచ్చేనెలలో తిరువూర్‌లో రాష్ట్ర రైతు మహాసభ జరపాలని నిశ్చయించారు.

క్విలన్ వద్ద నెహ్రూ స్మారక వాతశాల భవనం

రోటరీ గవర్నర్ శ్రీ రోషిచేశంకు స్థాపన

క్విలన్, ఏప్రిల్ 11

ఇక్కడకు పదిమైళ్ళ దూరంలోగల క్విలన్ జిల్లా అను ఒక గ్రామంలో శ్రీ రోషిచేశంకు జవహర్‌లాల్ నెహ్రూ స్మారక చిహ్నంగా ఒక ఇంగ్లీషు మీడియం స్కూలు భవనానికి అంతర్జాతీయ రోటరీ గవర్నర్ శ్రీ జె. యం. వి. రోషి నేడు శంకుస్థాపన జేశారు.

ఈ స్కూలు భవన నిర్మాణంకుగాను ఆస్ట్రేలియాలోని న్యూసౌత్‌వేల్సు రాష్ట్ర రోటరీ క్లబ్. ఏడు వేల రూపాయలు ఇచ్చింది. మిగతా వ్యయాన్ని గ్రామస్థులు భరిస్తారు.

అమెరికన్ ఆయుధాలతో పాక్ సేనల దాడులు

లోక్‌సభలో శ్రీ వై. బి. చావన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

రక్షణమంత్రి శ్రీ వై బి చావన్ నేడు లోక్‌సభలో ప్రశ్నలకు సమాధానమిస్తూ కచ్‌లోనూ, కాశ్మీర్‌లోనూ పాకిస్తానీ సేనలు అమెరికను ఆయుధాలు వుపయోగిస్తున్నాయని చెప్పారు.

సరిహద్దులలో పాకిస్తానీదాడులు ఎప్పటికప్పుడు ప్రతిఘటించి గమనిస్తూనే వున్నదని హోంమంత్రి శ్రీ గుల్జారిలాల్‌నందా నేడు లోక్‌సభలో చెప్పారు. పోలీసు బలంతోనూ, అవసరమైతే సైనికబలంతోనూ దేశభద్రతను కాపాడడానికి ప్రభుత్వం శక్తి వంచనలేకుండా కృషిచేస్తుందని ఆయనఅన్నారు.

అస్సాం - తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో పాకిస్తాన్ సైన్యాన్ని సమీకరిస్తున్నదన్న వార్తలమీద సభ్యులు చేసిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ ఆ మాట వాస్తవే అన్నారు

అమెరికను ఆయుధాలను పాకిస్తాను భారతదేశంమీద వుపయోగిస్తున్నదా యని శ్రీ నాథుజీవనాయక అడిగిన ప్రశ్నకు శ్రీ వై. బి. చావన్ సమాధానమిస్తూ కూచ్‌బీహార్ రంగంలో అవిధంగా వుపయోగిస్తున్నట్టు సాక్ష్యం లేకపోయినప్పటికీ "కచ్‌సరిహద్దులోనూ కాశ్మీర్ యుద్ధవిరమణరేఖవద్ద పాకిస్తాన్ అమెరికను ఆయుధాలను వినియోగిస్తున్నట్టు ప్రభుత్వంవద్దసాక్ష్యం వుంది. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వానికి తెలియజేశాము 'అన్నాడు

గోవా-దామన్-దీవ్ రంగంలో పాకిస్తాన్ సేనలు కవ్వింపుచర్యలు తీసుకుంటున్నారనీ, బందరుపు నిర్మించుకొంటున్నారనీ వార్తలను చదివానని పాకిస్తాన్ వచ్చి వెళ్ళక ఇప్పటికీ ఉపప్రధాని పాకిస్తాన్ వచ్చి వెళ్ళక ఇప్పటికీ అయ్యాయనుకో టున్నారా యని శ్రీ పి. కె దేవ్ ప్రశ్నించారు

హోంశాఖ సహాయమంత్రి శ్రీ జయసుఖ్‌లాల్ హాథీ ఇలా అన్నారు:

"ఈ దర్యాప్తులన్నీ సభ్యుడు చెప్పిన కారణం వల్లనే ఉద్భవించి అయ్యేవో లేదో కాని ఇటీవల పాకిస్తాన్ సాగిస్తున్న దర్యాప్తులన్నింటినీ ప్రభుత్వం గమనిస్తూనే వుందని హోంమంత్రి శ్రీ గుల్జారిలాల్‌నందా నేడు లోక్‌సభలో చెప్పారు. పోలీసు బలంతోనూ, అవసరమైతే సైనికబలంతోనూ దేశభద్రతను కాపాడడానికి ప్రభుత్వం శక్తి వంచనలేకుండా కృషిచేస్తుందని ఆయనఅన్నారు.

అస్సాం - తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో పాకిస్తాన్ సైన్యాన్ని సమీకరిస్తున్నదన్న వార్తలమీద సభ్యులు చేసిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ ఆ మాట వాస్తవం అన్నారు

అమెరికను ఆయుధాలను పాకిస్తాను భారతదేశంమీద వుపయోగిస్తున్నదా యని శ్రీ నాథుజీవనాయక అడిగిన ప్రశ్నకు శ్రీ వై. బి. చావన్ సమాధానమిస్తూ కూచ్‌బీహార్ రంగంలో అవిధంగా వుపయోగిస్తున్నట్టు సాక్ష్యం లేకపోయినప్పటికీ "కచ్‌సరిహద్దులోనూ కాశ్మీర్ యుద్ధవిరమణరేఖవద్ద పాకిస్తాన్ అమెరికను ఆయుధాలను వినియోగిస్తున్నట్టు ప్రభుత్వంవద్దసాక్ష్యం వుంది. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వానికి తెలియజేశాము 'అన్నాడు

గోవా-దామన్-దీవ్ రంగంలో పాకిస్తాన్ సేనలు కవ్వింపుచర్యలు తీసుకుంటున్నారనీ, బందరుపు నిర్మించుకొంటున్నారనీ వార్తలను చదివానని పాకిస్తాన్ వచ్చి వెళ్ళక ఇప్పటికీ ఉపప్రధాని పాకిస్తాన్ వచ్చి వెళ్ళక ఇప్పటికీ అయ్యాయనుకో టున్నారా యని శ్రీ పి. కె దేవ్ ప్రశ్నించారు

హోంశాఖ సహాయమంత్రి శ్రీ జయసుఖ్‌లాల్ హాథీ ఇలా అన్నారు:

"ఈ దర్యాప్తులన్నీ సభ్యుడు చెప్పిన కారణం వల్లనే ఉద్భవించి అయ్యేవో లేదో కాని ఇటీవల పాకిస్తాన్ సాగిస్తున్న దర్యాప్తులన్నింటినీ ప్రభుత్వం గమనిస్తూనే వుందని హోంమంత్రి శ్రీ గుల్జారిలాల్‌నందా నేడు లోక్‌సభలో చెప్పారు. పోలీసు బలంతోనూ, అవసరమైతే సైనికబలంతోనూ దేశభద్రతను కాపాడడానికి ప్రభుత్వం శక్తి వంచనలేకుండా కృషిచేస్తుందని ఆయనఅన్నారు.

"మన సరిహద్దులలో శాంతిని తుపాకులతో భంగపరుస్తున్న పాకిస్తానీ సైనికులు గుండెలు తూట్లు కొడుతున్నారా లేదా" అని ఆయన ప్రశ్నించారు.

పాకిస్తానీలు దాడిని తిప్పికొట్టడానికి అవసరమైన ఆయుధాలు వుపయోగించడానికి సిద్ధంగా వున్నామన్నారు శ్రీ నందా.

అస్సాంలోని కాచార్‌జిల్లాలో పాకిస్తాన్ సైన్యం భారతభూభాగంలోకి చొచ్చుకు వచ్చి కాల్పులు జరపారని లోక్‌సభలో శ్రీ హథీచేసిన ప్రకటనమీద ఈ ప్రశ్నోత్తరాలు నడిచాయి. వేర్వేరు పార్టీలకు చెందిన 30 మంది సభ్యులు పత్రికాసంచిన కాల్ ఎటెన్షన్ నోటీసుకు సమాధానంగా శ్రీ హథీ ఆ ప్రకటన చేశారు.

కాచార్ జిల్లాలోని గోలాఘాట్ గ్రామం నుంచి పాకిస్తాన్ రైఫిల్స్ ఏప్రిల్ 10-11 రాత్రి పైతొలగి పోయారని భారత పౌరులు గ్రామంలోకి తిరిగివెళ్ళారనీ ఆయన తమ ప్రకటనలో చెప్పారు. ఆ రంగంలో కమాండరు, పాకిస్తానీ కమాండరును కలుసుకొన్నారనీ, వారి సంభాషణల వివేదిక అందినదనీ ఆయన చెప్పారు.

టెలిఫోన్ సంభాషణలు

(1 వ పేజీ తరువాయి)

మిస్తూ ఇలా అన్నారు:

"హోంశాఖమంత్రి పలానా వ్యక్తి టెలిఫోన్ సంభాషణలను వింటూ రవంసిందిగా ఆదేశిస్తే వానిని పాలించవలసే వుంటుంది.

కాని, సభ్యులు తమ సంభాషణలకు అంతరాయాలు కలుగుతున్నాయనీ, అభ్యంతరాలు ఏర్పడ

రేడియో

బుధవారం, ఏప్రిల్ 14
శక 1887 ★ చైత్ర 24

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా: 6-45 భక్తిరంజని; రామదాసు కీర్తనలు; 6-55 సూక్తిముక్తావళి: ఆంధ్ర మహాభాగవతం; 7-00 తె. వా: 7-15 దక్షిణరంగం; 7-30 నేత్ర అరిటా రామమోహన్; 8-00 అం. వార్తలు; 8-15 హై. రిలే; 8-30 హై. రిలే; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 హై. రిలే; 1-30 లలితసంగీతం; 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన; ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా; 6-15 వస్తుతాంశం; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు; 7-30 నరజనోదిని; 7-45 'భారత భారతి' ప్రసంగం (హిందీ); 7-55 నిరామసంగీతం; 8-00 మ. రిలే; 8-30 పిల్మ్ సంగీతం; 8-45 వాద్యబృందము; 8-55 వస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున; 9-25 నిరామ సంగీతం; 9-30 ఢి. రిలే; 9-45 కనకదాసుల తమిళ కీర్తనారాధనోత్సవ సంగీత కచేరి (మొగుబూడుసుంది రిలే); 10-30 అం. వార్తలు. 10-35 వెంగుబూరువలె; 11.00 వాతావరణ సూచన; ప్రసారసమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా: 6-45 భక్తిరంజని; రామదాసు కీర్తనలు; 6-55 సూక్తిముక్తావళి: ఆంధ్ర మహాభాగవతం; 7-00 తె. వా: 7-15 పంకీర్తనం - భక్తి పాటలు; 7-30 తె. వి. నారాయణస్వామి; 7-45 పొరంగి; 8-00 అం. వా; 8-15 లలిత సంగీతం; 8-30 కమలా రామవన్; 9-00 వాతావరణ సూచన; ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 మహిళా సమాజం; 1-30 అమీర్ ఖాన్; హై. 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, కన్నడ శ్రోతలకు; 2-10 ఉ. వా: 2-20 కుమార్ గంధర్వ 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 వస్తుతాంశము; 6-20 హై. వి.వలె; 7-00 తె.వా; 7-15 హై.వి.వలె; 7-30 చిత్రకథనం; 8-00 మ. రిలే; 8-30 హై. వి. వలె; 8-50 తెలుగు పార్లమెంటు; 8-55 వస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 ఢి. రిలే; 9-45 పొరంగి; 10-00 నవరస; 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - బి

224.8 మీ (1180 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై.ఎ.వలె; 7-45 సమాప్తి.

మీ 60.12 (4990 కిలోసై.)

8-00 హై. ఎ. వలె; 9-00 ప్రసారసమాప్తి

42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె; 1-30 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి; 1-40 హై. ఎ. వలె; 2-01 బయోలిన్; 2-30 ప్రసార సమాప్తి.

60.12మీ (4990 కిలోసై)

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు; 7-30 హై. ఎ. వలె; 8-30 కృతులవలన; 8-50 హై. ఎ. వలె; 9-15 ఆంగ్లమున; 9-30 హై. ఎ. వలె; 9-40 బెంగుబూరుసుంది రిలే; 10-30 హై. ఎ. వలె; 10-35 బెంగుబూరువలె; 11-00 వాతావరణ సూచన; ప్రసార సమాప్తి - జనగణమన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై.)
60.98 మీ (4920 కిలోసై.)

ఉదయం: 6-40 అం. వా: 6-45 సు. ఎ. వలె; 7-00 తె. వా: 7-15 వాయిద్య గోష్ఠి; 7-30 అయ్యంబాడ్ కృష్ణన్, 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 12-30 బాలకరంగం (మళయాళం); 1-00 కదలంబ; 1-30 అం. వా: 1-40 గీత మంజరి; 1-50 తె. వా: 2-00 ప్రసారసమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా: 6-05 ప్రాంతీయ వెయిదిగళ్; 6-30 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-35 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 మి. సద్భావతి; వీణ, 7-00 తె. వా: 7-15 చిత్రగానం; 7-30 సి. ఎస్. రాజలక్ష్మి; 7-45 చైనాలో పెరిగిపోతున్న అసంతృప్తి (తెలుగు ప్రసంగం); 7-55 శ్రోతల విజ్ఞప్తి; 8-00 మూర్ఖత్వం (నాటిక) రచన మి. పద్మరాజు; 8-30 సి. ఎస్. రాజ్యలక్ష్మి; 8-50 తమిళ పార్లమెంటు; 8-55 వస్తు కాలక్షేపము; 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున; ఢి. రిలే; 9-45 ప్రాచ్యాత్య సంగీతం. 10-35 ప్రసార సమాప్తి - జనగణమన.

నాగార్జునసాగర్‌కు సిమెంట్ 'కొరత' ఎలా ఏర్పడుతున్నదో ప్రభుత్వానికి తెలియదా?

ఇతరచోట్లకు ఎగుమతి పర్మిట్లు యిచ్చి 'కొరత' అనడంపై శ్రీ పరంధామయ్య విమర్శ

విజయపురి, ఏప్రిల్ 10

నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎంప్లాయిస్, లేబరు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మోటూరి పరంధామయ్యగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"సిమెంటు కొరతవల్ల మార్చి 10 వ తేదీ నుండి పని మందగించింది." అంటూ శాసన సభలో మార్చి 30న ఇరిగేషన్ మంత్రి మహామానుమిద్వారు, సిమెంటుకొరత అంటే ఏమిటి? దానికి మూలమేమిటి? తగ్గ రా వి వ రా లే మీ యివ్వకుండా మంత్రి దాటవేశారు. ఈ సందర్భములో అసలు విషయాన్ని ప్రజానీకానికి చెప్పకుండా మరుగు పర్చడంలో పాలకవర్గ ఉద్దేశ్య మేమైయుండుంది?

నాగార్జునసాగర్ నిర్మాణానికై వాడవల్లి వద్ద ప్రభుత్వమే స్వయంగా ఒక సిమెంటు ఫ్యాక్టరీని నిర్మించి నిర్వహించాలని ఆదిలో ప్రభుత్వం ఖచ్చితంగానే నిర్ణయించింది. అయితే శ్రీరామకృష్ణ సిమెంటు కంపెనీవారు కేంద్ర ప్రభుత్వంలో కొందరు మంత్రులను కట్టుకొని వాడవల్లి వద్ద ప్రభుత్వం నిర్మించదలచిన సిమెంటు ఫ్యాక్టరీని ఎగురగొట్టించి, తన పేర మాదరిలో సిమెంటు ఫ్యాక్టరీ నిర్మాణానికై లైసెన్సు వర్మిషన్ పొందారు. అందుకు గాను 1958లో ఒక ఒప్పందం చేసుకోఇండింది. "నాగార్జునసాగర్ ప్రాజెక్టు" నిర్మాణానికి సిమెంటు సప్లయికోసం మాత్రమే మాదర్లలో ఫ్యాక్టరీ నిర్మించే దుకు యీ లైసెన్సు యివ్వబడింది అని ఒప్పందంలో ఉదహరించబడింది గూడా.

ఆ ఒప్పందం ప్రకారం 'ప్రాజెక్టునిర్మాణానికి కావలసినన్ అనగా అవసరమైన, కుది యెడను కాబట్టు, వీటన్నింటికి పరం ధించిన ఖరర అన్ని వసులకూ మాదర్ల సిమెంటు ఫ్యాక్టరీ సప్లయి చేయాలి. దాని ననుసరించే నాటినుండీ సప్లయి చేస్తున్నారు. అయితే ప్రతి సంవత్సరము కూడా ఏదోకొంత తక్కువగానే యిస్తూవచ్చారు. కాని ఏదోవిధంగా సరిపుచ్చుకుంటూ వచ్చారు.

ధరపేచీ

ధరవిషయంలో కూడా మధ్యలో పేచీ పెడితే టన్ను 1 కి ఒప్పందం ప్రకారం రు 47.50 వున్నదేటను రు 54-50లకు పెంచబడిందికూడా. కాని 1965 జనవరినుండే ప్రతి రోజూ సప్లయిలో కోత పెడుతూ వచ్చారు. తుదకు ఏప్రిల్‌లో సప్లయి బందుచేశారు. ప్రాజెక్టులో వున్న నిలవలలో మార్చి 10 వ తేదీ వరకు దేకిందాయి. ప్రజల వత్తిడికి తట్టుకోలేక ఏదోశాస్త్రి సప్లయి చేసినట్లు నటించడం పాగాయి. మంత్రులనుండి ప్రత్యేక విజ్ఞప్తి వచ్చిన తర్వాతనే యిస్తామన్నారు. వారం రోజులకోసమని యిచ్చిన సిమెంటు రెండు రోజులకు మాత్రమే వస్తోంది. అదికూడా కాంట్రాక్టు పని జరిగితే మనకరిసని మానుకోవాలి.

అసలు యిట్టి స్థితికి మూలమేమి? సిమెంటు ఉత్పత్తి కానందువల్లనా? కాదు మాదర్ల సిమెంటు ఫ్యాక్టరీ సక్రమంగానే పనిచేస్తోంది. రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. రోజుకు కనీసం 800 టన్నుల సిమెంటు ఉత్పత్తి అవుతూవుంది. ఒప్పందంప్రకారం ప్రాజెక్టుకు (ఈ 800 టన్నులలో) రోజుకు 625 టన్నులు సప్లయి చేయాలి. కాని ఫ్యాక్టరీ యజమాని యీసిమెంటునంతటినీ బ్రాహ్మణ్ కొనికోట్లాది రూపాయలు సంపాదించుకుంటూ, ప్రాజెక్టు పనిని ప్రతి సంవత్సరము కుంటు పడుతూనే వున్నారు. ఈ సంవత్సరం మరింత దారుణానికి పూనుకున్నారు.

పర్మిట్లిచ్చిన మంత్రులకు సరుకు సంగతి తెలియదా?

ఒరిస్సాలో రెండు సిమెంటు ఫ్యాక్టరీలు నిర్మింపబడుతున్నాయి. అహ్మద్నగర్ నిర్మాణాన్నియూ కె.సి.పి. లిమిటెడ్ కంపెనీవారు కంట్రాక్టు తీసుకున్నారు. ఆ రెండు ఫ్యాక్టరీలు నిర్మాణానికయేసిమెంటుఅంతా మాదర్లఫ్యాక్టరీ నుండే సప్లయి చేయబడుతుంది. ఈ విషయం ప్రభుత్వానికి తెలియదా? ఒరిస్సాకు సిమెంటు సంపడానికి ప్రభుత్వం లెసెన్సు యివ్వలేదా? అంటేగాదు (1) హైదరాబాదు కార్పొరేషన్ వారికి (2) కొత్తగూడెం పనులకు (3) రామగుండం నిర్మాణాలు (4) కిన్నెరసాని ప్రాజెక్టు (5) ఇంకా యితర మున్సిపాలిటీలు (6) ఇతర ప్రయివేటు వ్యాపారాలు వగైరా అనేక చోట్లకు యీ ఫ్యాక్టరీ నుండే నేరుగా సిమెంటు సంపబడుతూ వుంది.

మాదర్ల సిమెంటు ఫ్యాక్టరీలోనే ఎక్సయిజ్ డ్యూటీవాళ్లు ఆఫీసు కూడావుంది. వీరికళ్ళ తెలియకుండా ఏమాత్రం సిమెంటుకూడా బయటికి పోవడానికి వీలులేదు. ఫ్యాక్టరీలోసిమెంటు ఏమైపోతున్నదీ ప్రభుత్వానికి తెలియదా? ప్రాజెక్టుకు లేకుండా యితర చోట్లకు సిమెంటు సంపడానికి ప్రభుత్వం పర్మిట్లు ఎలాయిచ్చింది? ఈ దొంగ వ్యాపారం యింత బహిరంగంగా ఏలా జరుగ నిస్తున్నారు?

ఒప్పందం ప్రకారం యీ ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తిఅయేవరకు సిమెంటును యీ ఫ్యాక్టరీ సప్లయిచేసి తీరాలి. కాని ఒప్పందాన్ని ఫ్యాక్టరీ యజమాని యీవిధంగా తుదిచిపారవేయగలడైర్యం ఎలా వచ్చింది? కేంద్ర ప్రభుత్వంలోనూ, రాష్ట్రప్రభుత్వంలోనూ యీ ఫ్యాక్టరీ లాభాలతో లావాదేవీల జట్టుముడులు కలిగిన మంత్రులు కొందరు వున్నారు. వారిని కట్టుకొనే యీఫ్యాక్టరీయజమాని యీవిధంగా చేయగలుగు తున్నాడు. కాదంటారా మంత్రులు?

ఈవిధంగా కంచే చేనుమేస్తోంది. పాలకులే స్వయంగా యీ అక్రమాలు చేయిస్తున్నారు. దాని ఫలితం గానే యీ సంవత్సరం ప్రాజెక్టు నిర్మాణం నడుం వారి కూర్చున్నది. దాని పరిణామంగానే కూలీలు వేలకొద్దిగా అప్పుడే వెళ్లిపోయారు కూడా.

పోతేసిమెంటువాణ్ణాన్ని గురించికూడాచెబుతూ శ్రీ పరంధామయ్య గారు ఇలా అన్నారు.

"ఇప్పుడు ఒక్క సిమెంటు ఫ్యాక్టరీ నుండి వచ్చే సిమెంటు మందిది కాదని లోగడ అధికారులే నిర్ణయించారు. ఒప్పందం ప్రకారం పోర్టులాండ్ సిమెంటు నాణ్యాన్ని నిలబెట్టాలని వుంది. కాని మాదర్ల సిమెంటుతో కట్టిన కట్టడాలన్ని కట్టిన తర్వాత తెల్లగా తయారు తయారు తుంది. క్యూరింగు కోసమైతే నీళ్లుకొడుతుంటే పైభాగం (ఏరోజుకారోజు) వెంటనే కారిపోతూ వుంది. డాంలోగాని కాల్వల నిర్మాణంలోగాని ఎక్కడయినా యిది చూడవచ్చు. పోర్టులాండ్ సిమెంటు అయితే యీలాకాదు. అయినప్పటికీ యీఫ్యాక్టరీ యజమాని సిమెంటు నాణ్యాన్ని ఖూనీచేయడం మానుకోలేదు. అసలుసిమెంటు క్వాలిటీ తయారుచేయ నిరాకరిస్తున్నారు. కాబట్టి యీ సిమెంటును నివుణులతో పరీక్ష చేయించడం అత్యవసరం"

నాగర్‌కర్నూలు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం

నాగర్‌కర్నూలు, ఏప్రిల్ 10

మహబూబ్‌నగర్ జిల్లా నాగర్ కర్నూలు తాలూకా కమ్యూనిస్టుసమితి మార్చి 26 వ సమావేశమయింది. సభకు 26 మంది సభ్యులు హాజరు అయినారు జిల్లా సమితి నాయకులు శ్రీ కె. లక్ష్మణాచారి కూడ హాజరు అయినారు. సమావేశమునకు శ్రీ టి. బల్‌రాంగారు అధ్యక్షత వహించారు. సమితి మాజీ కార్యదర్శి శ్రీ ఎం. లింగారెడ్డి రాజకీయ నివ్రాణ నివేదిక విచ్చారు. దాని తరువాత కార్యదర్శి ఎన్నిక జరిగింది. శ్రీ కె దిన్న కృష్ణారెడ్డిని నూతన కార్యదర్శిగా ఏకగ్రీవంగా సమితి ఎన్నుకున్నది. కార్యవర్గ సభ్యులు 8 మంది వీరు: శ్రీయుతులు ఎం. లింగారెడ్డి, టి. బల్‌రాం, హెచ్. బాల్‌లింగం, డి. శంగోటం, కె నాగయ్య, ఎ. లింగారెడ్డి, వి. ఉంద్రయ్య, మల్లారెడ్డిగార్లు.

ప్రజా సంఘాలను నిర్మించాలని నిర్ణయ చేశారు. రైతు సంఘాన్ని కె. చిన్నకిష్టారెడ్డి, టి. బల్‌రాంగార్లు నిర్వహించాలని. విద్యార్థి, యువజన సంఘాలను టి. లింగారెడ్డి, హెచ్. బాల్‌లింగంగార్లు నిర్వహించాలని. వ్యవసాయ కూలీ సంఘాన్ని డి. కె గోటం, కె. నాగయ్య గారలు నిర్వహించాలని నిర్ణయమైంది.

రేపల్లె హైస్కూలుకు అగ్ని ప్రమాదం

రేపల్లె, ఏప్రిల్ 9

గుంటూరుజిల్లా రేపల్లె పురపాలక సంఘ హైస్కూలు పెద్దు ఏప్రిల్ 7న సాయంత్రము 4 గంటలకుఅగ్ని ప్రమాదమునకు గురిఅయినది. ఉదయం పూట జరిగిన రణంగా ఆ సమయంలో స్కూలులో ఏల్లలుకేరు సుమారు 15వేలరూపాయలు నష్టం వాటిల్లింది స్కూలుకు అనుకొని ఉన్న 8 పూరియిండ్లుకూడాపోయినవిగతదుచాత రాత్రికి తెనాలినుండి ఫైర్ ఇంజను వచ్చి అగ్నిని ఆర్పివేసింది.

రమణక్కపేటలో

రమణక్కపేట, ఏప్రిల్ 9

నూజివీడు తాలూకా రమణక్కపేటలో మొన్న 5 ఇండ్లు కాలిపోయాయి. యువకులు పశాలంలో అతికష్టం మీద అగ్నిని ఆర్పారు. గ్రామ సర్పంచ్ శ్రీ పోగుల శంకరరావు, గ్రామాధికారి శ్రీ అమిరిశెట్టి సత్యనారాయణ యువకులను ఉత్సాహపర్చి మంటలు మండుకు పోకుండా శ్రద్ధవహించారు. తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యుడు శ్రీ బానుగుపాటి సుగుణరావుకు ఈ సందర్భంగా నివ్వంటు కొన్నారు. కాని, ఏ విధమైన ప్రమాదము లేదు. కాని చేతిగడియారం మంటలో పడిపోయినది.

ఇండ్లు కాలినవారిలో దాయల గంగులు అనే వారిద్ద ఇండే రోజు ఉదయం తనిఖీపోయింది. పూచికపుల్లకూడా పైటకురాలేదు. సుమారు 5 వేలు రూపాయలు నష్టం అని అంచనా.

గ్రామమంతాఅగ్నిబాధితులకుతగుసహాయం చేయుచున్నారు.

శ్రీ పంతం పాపయ్యకు హైద్రాబాద్‌లోసన్మానం

హైద్రాబాద్, ఏప్రిల్ 10

శ్రీ పంతం పాపయ్యగారు కేంద్ర చేనేత సహకార సంఘ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా హైద్రాబాదుసమాస్తాల సంఘం, కార్వాన్‌చేనేత కార్మిక సంఘము విన్నపాయత్రము కో ఆపరేటివ్ యూనియన్ అవరణలో, రోడ్డు రవాణా కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ వి. వి. రాజు అధ్యక్షతన అల్పాహార విందు విచ్చారు. శ్రీయుతులు టి.హయగ్రీవాచారి, కొండా లక్ష్మణ్, విఠల్‌రావు ప్రభృతులు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ వి. వెంకటేశము సన్మానపత్రాన్ని చదివారు.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ మాట్లాడుతూ శ్రీ పంతం పాపయ్య గత 17 సంవత్సరాల నుంచి చేనేత రంగంలో పనిచేస్తున్నారనీ, వారిని సన్మానించడం చాలా ముదావహం అని అన్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి, శ్రీ పాపయ్యగారికి తమజిల్లా సాన్నిహిత్యాన్ని ప్రస్తావించారు. వీరి నాయకత్వంలో చేనేతరంగం బాగా అభివృద్ధి చెందాలని కాంక్షించారు. శ్రీ పంతం పాపయ్య సన్మానానికి సమాధానమిచ్చారు.

హైద్రాబాదు సుమస్తాల సంఘం అధ్యక్షులు శ్రీ కిషోర్‌దత్తు స్వాగతం చెప్పారు.

విదేశాల్లోని తెలుగువారికి రేడియోలో తెలుగు ప్రోగ్రాములు

సమాచార శాఖ మంత్రిణికి బర్మా ఆంధ్రుల విజ్ఞప్తి

రంగూన్, ఏప్రిల్ 10

విదేశాలలో నివసిస్తున్న భారతీయులకొరకు ప్రతిరోజు ఉదయం ఆకాశవాణిలో హిందీ, తమిళ భాషలలో ప్రసారం చేస్తున్న రెండు గంటల ప్రోగ్రాములు, తెలుగు భాషకొరకు మూడు భాగాలుగా విభజించి భాషకు 40 నిమిషాలవంతున కేటాయించాలని కోరుతూ భారత ప్రభుత్వ సమాచార, ప్రసార శాఖామంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధీకి బర్మాలోని భారతీయ భారతీయాంధ్రులు బర్మా ఆంధ్రుల లిటిల్ రంగూన్‌లో ఒకవిజ్ఞప్తి నందజేశారు.

ఆకాశవాణి తెలుగువారు సాధనకమిటి అందజేసిన ఆ విజ్ఞప్తిని బర్మాలోని తెలుగు దినపత్రిక 'ఆంధ్రమిత్ర' మార్చి 26 న ప్రచురించింది.

అందులో యిలా వుంది.

"బర్మా, మలేసియా, ఫిజీ మొదలైనవి దేశాలలో నివసించుచున్న ఆంధ్రులకొరకు ఆలిండియా రేడియో నుండి తెలుగు ప్రోగ్రాములు ప్రసారము చేయవలసినదని చాలాకాలమునుండి బర్మాలోనివసించుచున్న ఆంధ్రులుఇండియా ప్రభుత్వమును కోరుచున్నారు. ఈవిషయమున ఆకాశవాణి తెలుగుప్రసార సాధనకమిటీవారు ఇండియా ప్రభుత్వముకోసం సమాచారశాఖ కాబినెట్ మంత్రికి రెండు మెమోరాండములను పంపుకొన్నారు. ఈ రెండు మెమోరాండములకు సమాధానము రాలేదు

కాని మా విన్నపములను చూచి రాజ్యసభలో గౌరవ సభ్యుడు, లోకసభలో శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య గారడిగిన ప్రశ్నలకు 1964 ఫిబ్రవరి 26వ తేదీన శ్రీ ఆచార్య రంగా సమాచారశాఖామంత్రికి వ్రాసినలేఖకు ఆ పుటి సమాచార శాఖమంత్రి శ్రీ సత్యనారాయణన్నిస్తూ 18-3-64 తేదీన పంపిన జవాబు మాకేగాక, భారతదేశంలోని ఆంధ్రులకుకూడా ఆశ్చర్యమూ, విషాదమూ కలుగచేసినది.

విదేశాలలో నున్న భారతీయుల కొరకని ప్రతిదినం ఉదయం ఆలిండియా రేడియో ఢిల్లీ కేంద్రం నుండి హిందీ, తమిళ భాషలలో గానింపబడుచున్న రెండుగంటల ప్రోగ్రామును మూడుభాగములుగా విభజించి హిందీ, తెలుగు తమిళభాషలకు చొ 40 నిముషముల పాటు ప్రసారము సాగిందవలసినదనికోరుచున్నాము. ఇందులో పెక్కుకర్ ఇబ్బందు లేమీలేవు.

శ్రీ సత్యనారాయణ నిన్హా జవాబులను ఆంధ్రప్రదేశములో నున్న పత్రికలు తీవ్రముగా విమర్శించినవి. ఆంధ్ర అసెంబ్లీలో శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నపాదించిన కాల్ ఎటెన్షన్ నోటీసు దర్శకు వచ్చినపుడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు విదేశాలలో నున్న ఆంధ్రులకొరకు తెలుగు ప్రోగ్రాములు ప్రసారం చేయవలసిందిగా ఇండియా ప్రభుత్వమునకు వ్రాసితమని చెప్పారు.

ఐనప్పటికిని ఇంతవరకు మా కోరికను ఇండియాప్రభుత్వము నెరవేర్చనందుకు విచారించుచున్నాము.

బర్మానుండి యువజాంధ్రులు వెడలిపోవుచున్నారని కొందరని ప్రాయువడచున్నను అంధులేకాదు. తమిళులు, హిందీ మాట్లాడేవారు కూడా విశేషంగా బర్మానుండిమాతృదేశమునకు పోవుచున్నారు. ఎంతమంది యీదేశంనుండి వెడలి పోయినప్పటికిని కొన్ని వేలమంది ఆంధ్రులు బర్మాలో మిగిలియుండక తప్పదు. వారి కొరకు మాత్రమేగాక అగ్నేయ ఆసియాలోని మలేసియా, ఫిజీ, మొదలైనదేశములలో లక్షలాదిగా నున్న ఆంధ్రులకొరకు ప్రతిదినము 40 నిముషములపాటు రేడియో ప్రోగ్రాములు తెలుగులో ప్రసారము చేయుట ఇండియా ప్రభుత్వపు విద్యుక్త ధర్మమని మరల ఇంకొకసారి విన్నవించుచున్నాము ఇప్పాలో యింతవరకు నిర్వహించుకుంటూ వచ్చిన ప్రాథమిక పాఠశాలలు, పుస్తక భాండాగారములు, రీడింగురూములు నిర్వహించుటకు కొన్ని చిక్కులేర్పడినందున యీదేశంలో మిగిలిపోయే తెలుగువారి సంతతి తమదానను, సంస్కృతిని అదారములనుమర్చిపోకుండచేయవలయుచూచో అలిండియా రేడియో ప్రసారాలలో తెలుగుకు ప్రాముఖ్యత మొసగవలెనని మనవి చాయాము.

శ్రీ సత్యనారాయణ నిన్హా గారు విదేశాలకు ప్రసారం చేస్తున్న తమిళప్రసారంలో తెలుగు భాషకు 80% అవకాశమియ బడుచున్నదని శ్రీరంగగారికి తెలియజేసిరి. ఇదివాస్తవానికి పూర్తిగా విరుద్ధం. తమిళ ప్రసారంలో 80% తెలుగు ప్రసారం చేస్తుంటే తెలుగుకొరకు 40 నిముషాలు ప్రత్యేకించుటలో అబ్బందే లేదు కదా.

మేమిపెద్దలలో సంప్రతుస్తున్న రెండు మెమోరాండములు శ్రీ నిన్హా గారు శ్రీ రంగా గారికి వ్రాసిన జవాబు ఇండుకో జతపర్చి సంపుచున్నాము. మీరు వాటిని ప్రశాంతంగా చదివి మా న్యాయమైన చిన్న కోర్కెను యీదేశ్రగవారని నిరికించుచున్నాము"

సవరణ

8-4 65 తేదీ 'విశాలాంధ్ర' 4 వ పేజీలో "బెల్లంపల్లి క్రమలో మాందర్రం" అనే వ్యాసంలో "రాష్ట్ర ప్రభుత్వం పేజీ, రైతులపై కనుదుబాటు" అనే ఉప శీర్షిక క్రింద "మన రాష్ట్ర అదాయానికి ప్రతి ఏటా సుమారు 40 కోట్ల రూపాయలు సుంటకు బదులు "10 కోట్ల రూపాయలు" అని సవరించి చదువుకోవాలి. (— నెం)

పంచాయతీరాజ్ నుండి విద్యాశాఖను విడదీయాలి

వరంగల్, ఏప్రిల్ 9

పంచాయతీరాజ్ సంస్థల నుండి విద్యాలయాలను విడదీయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, రాష్ట్రోపాధ్యాయ సంఘం, వరంగల్ జిల్లాశాఖ కౌన్సిల్ తీర్మానించింది.

రాష్ట్రోపాధ్యాయ సంఘం, వరంగల్‌జిల్లాశాఖ కౌన్సిల్ సమావేశం ఏప్రిల్ 4 న హనుమకొండ ప్రభుత్వ బహుళార్థ సాధకోన్నతపాఠశాలలో జరిగినది. జిల్లాశాఖాధ్యక్షులు శ్రీ ఏ. రామసుబ్బారావుగారు సమావేశమున కధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ ఎ. వెంకటనారాయణగారు వార్షిక నివేదికనుసమర్పించారు. తర్వాతనంతరం కార్యదర్శి వార్షిక నివేదిక ఆర్థిక కార్యదర్శి శ్రీ జార్జ్‌గారిచే ప్రవేశపెట్టబడినఆయవ్యయ పట్టికలనుకొన్నిటినేకగ్రీవంగా ఆమోదించినది.

శ్రీ కె కనకయ్యగారి సర్వపేక్షణలో జరిగిన నూతన ఎన్నికలలో 1965-67 కు జిల్లాశాఖ కార్యనిర్వాహక పదవులకు సర్వ శ్రీ ఏ. రామసుబ్బారావు అధ్యక్షులు బి. వీరయ్య ఉపాధ్యక్షులు, వి. రామరెడ్డి కార్యదర్శి, డి. వెంకటేశ్వరరావు, సయ్యద్‌షాహ్ పాషా జాయింట్ సంయుక్త కార్యదర్శులు. ఎం. రాధాకృష్ణమూర్తి ఆర్థిక కార్యదర్శి. శ్రీ బి యాదగిరి స్వామి, బి. ఎల్. ఎన్. రాజు రామానుజాచారి అధికసమితి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

రాష్ట్ర సహాధ్యక్షులు, శ్రీ జి. ముత్యారెడ్డి నూతన కార్యకర్తలను అభినందించారు

వేతన నిర్ణాయక సంఘంలో సంఘ ప్రతినిధులకు స్థానం కల్పించుట, విద్యాలయాలను పంచాయతీరాజ్ సంస్థలనుండి విడదీసి తిరిగి విద్యాశాఖకు అప్పగించుట, సమితి స్థాయి సంఘకార్యకర్తలకు ప్రత్యేక ఆకస్మిక వెలువుల మంజూరు, కేంద్రబడ్జెటులో పదిశాతము రాష్ట్రబడ్జెటులలో కనీసం ఇరువది శాతములకు తగ్గకుండా విద్యాభివృద్ధి పథకాలకు నిధులు కేటాయించుట, పంచాయతీ సమితి విద్యా స్థాయి సంఘాలలో సంఘ కార్యకర్తలకు ప్రాతినిధ్యము కలిగించుట, పట్టభద్రులైన ఉపాధ్యాయులకు ట్రైనింగ్ నిమిత్తం జిల్లా పరిషత్తులకు నిర్ణయించిన కోటాలను సంపూర్ణంగా వినియోగించుట, మధ్యాహ్న భోజనముల బాధ్యతను ప్రధానోపాధ్యాయులనుండి తప్పించి గ్రామ పంచాయతీలకు అప్పగించుట లకు సంబంధించిన తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.

నూతన కార్యదర్శి శ్రీ వి. రామరెడ్డిగారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

రాజమండ్రి సహకార నూలుమిల్లుపనింకా లైసెన్సైనా రానిస్థితి

రాజమండ్రి, ఏప్రిల్ 10

రాజమండ్రిలో సహకార నూలు మిల్లు రిజిస్టరు అయి సుమారు రెండు సంవత్సరాలు అయింది. ఒక్క స్థల పేకరణ తప్ప మరేమీ జరగలేదు. ఇంతవరకు అవసరమైన లైసెన్సులు గూడా రాలేదు. ప్రభుత్వం ఈ పరిశ్రమలను ఎంతగా ప్రోత్సహిస్తున్నదో దీన్నిబట్టి స్పష్టం. ఈ మిలుకోసం ప్రయత్నించబడిన, కొన్ని ప్రయివేటు మిల్లులు, అప్పుడే నూలు ఉత్పత్తిగూడా జేస్తున్నాయి

మనపొరుగురాష్ట్రం మద్రాసులో 12 సహకార నూలుమిల్లులు చురుకుగా స్థాపింపబడుతున్నాయి. అక్కడి ప్రభుత్వం ఆ మిల్లులకు కావలసిన మూలధనం లైసెన్సులు మొదలైన విషయాల్లో, పర్యవేక్షణ కోడ్రుపడుతున్నది. మనది పరిశ్రమల్లో వెనకబడిన రాష్ట్రమైనా, ప్రభుత్వం మందకొడితనంవల్ల ప్రారంభించబడిన పరిశ్రమలుగూడ, నిద్రపోతున్నాయి.

సహకార నూలుమిల్లుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వారిచే "షేరుకాపిటలు భాగస్వామ్యం" గుండి. యింతకాలంగా నిర్ణయం జరగకపోవడం కోడనీయం..ఈ మిలుకు ఆర్థికవసతి వగైరాలగురించి, రాష్ట్రప్రభుత్వం తగిన హామీ యివ్వకపోవడ వల్ల కేంద్ర ప్రభుత్వం, యిండస్ట్రియల్ లైసెన్సు ఇవ్వడం మంజూరు చేయ్యక ఉండలేదు. సహకార దళ్ళకర మిల్లులకు, ప్రభుత్వం తగినంత ఆర్థిక వసతినిస్తూ కోడ్రుడుతున్నది. అదే విధంగా యీ సహకార నూలుమిల్లులకు గూడ కోడ్రుపడుట అవసరం. (వి. వి.)

గుడివాడ యువజన సంఘ సమావేశం

గుడివాడ, ఏప్రిల్ 8

గుడివాడ పట్టణ యువజన కార్యకర్తల సమావేశం నిన్న మధ్యాహ్నం శ్రీ పెంగోపు సత్యనారాయణగారి అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో జిల్లా యువజనసంఘం నాయకులు శ్రీ తుమ్మగంటి నాగేశ్వరరావుగారు యువజనసంఘం కార్యక్రమంపై ప్రసంగించారు. పట్టణ లో యువజనసంఘం తీసుకోవలసిన తక్షణ కార్యక్రమంపై శ్రీ కె నరసింహారావు మాట్లాడాడు.

శ్రీ పెదగోపు సత్యనారాయణ కన్వీనరుగా 9 మందితో కన్వీనింగ్ కమిటీ ఎన్నికైంది.

ఉత్తర వియత్నాంపై అమెరికా దురాక్రమణను ఖండిస్తూ సమావేశం తీర్మానించింది. దక్షిణ వియత్నాంనుండి అమెరికా సైన్యాలు వెంటనే ఉపసంహరించుకోవాలని కూడ సమావేశం తీర్మానించింది.

నూజివీడు

నూజివీడుపట్టణ య

సమాజంలో అట్టడుగున పడిఉన్న వారికి ఉపకరించని సాంఘిక సంక్షేమ పథకాలు

పల్లెటూళ్లలో, పట్టణాలలో స్త్రీలకు జీవనోపాధి కల్గించే "వృత్తి శిక్షణ-ఉత్పత్తి" కేంద్రాలకు తక్కువ కేటాయింపు

కేంద్ర ప్రభుత్వంలో ఇటీవల సాంఘిక భద్రతకు సంబంధించిన రెండు విభాగాలు ఏర్పరచబడినవి. ఒకటి సాంఘిక సంక్షేమ కృషిని సమన్వయపరచడానికి, రెండవది సాంఘిక భీమా, ఆరోగ్యము వృద్ధాప్య భీమా, భిక్షకుల చట్టం, అవిటితనం నిర్మూలన చట్టం, పిల్లల చట్టం మొదలైన సాంఘిక చటాలను అమలు జరిపించుట, అజమాయిషీ చేయించుట, నిరుద్యోగ సమస్య, కార్యకర్తల శిక్షణ మున్నగు విషయాలు కూడా ఈ రెండవ విభాగంలోనికి వస్తాయి.

ఇందులో ఈ మొదటి భాగం, అనగా సాంఘిక సంక్షేమంతో మహిళా సంస్థలు ముడిపడి ఉన్నాయి.

1955 లో కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయబడింది, సాంఘిక సంక్షేమ సంస్థల అవసరాలను వాటికి కావలసిన వదుపాయాలు, వాటి క్రింద అమలుజరిపే కార్యక్రమాలను తనిఖీ చెయ్యడమూ, వాటికిచ్చే సహాయాన్ని సమన్వయపరచడమూ ఆర్థిక సహాయాన్ని అవసరమైన సందర్భాలలోచేసి అ సంక్షేమ సంఘాలను అభివృద్ధి చెయ్యడమూ, కేంద్రసంక్షేమబోర్డు కర్తవ్యాలుగా నిర్ణయింపబడ్డాయి.

సంక్షేమ బోర్డు కార్యక్రమాలు

గత 10 సంవత్సరాలుగా కేంద్ర సంక్షేమ బోర్డు దుర్కి కోట్లమేరకు గ్రాంట్లను ఇచ్చింది. గ్రాంట్లు ఈ విధంగ ఇవ్వబడ్డాయి.

1, గ్రామీణ ప్రాంతాలలో బాల్వాడీలు, వృత్తి శిక్షణ కేంద్రాలు, ప్రసూతి కేంద్రాలు, సాంఘిక విద్యాసంస్థలు- శిక్షణ, స్త్రీలకు సాధారణవైద్య సహాయం, మొ॥

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అంతకు ఇటువంటి గ్రామీణ ప్రాజెక్టులు నాలుగువందల వరకూ ఉన్నాయి. వీటిని ఆయా గ్రామాలలో వ్యక్తుల సంస్థలకు అప్పగించారు. ఆతరువాత బ్లాక్ డెవలప్‌మెంట్ పథకంక్రింద సంక్షేమ విస్తరణ ప్రాజెక్టుల సహకారంతో వీటి నిర్వహించుకూ వచ్చారు. ఇందుకు మొత్తం రు 64 లక్షల వ్యయం జరిగింది.

2, పట్టణ ప్రాంతాలలో సమాజనికేతన కేంద్రాలు, క్రీడలు, ప్రసూతి కేంద్రాలు, అటలు, పాటలు, వృత్తులు నేర్పే కేంద్రాలు, వికలాంగులకునందించు మున్నగువాటిపై రు.34 లక్షల 47 వేలు ఖర్చు అయింది.

3, 12-16 సంవత్సరాలమధ్య వయస్సు గల పిల్లలకు సెలవులలో యాత్రా పర్యటన ఏర్పాటు చేయడానికి రు 20 లక్షల 36 వేలు ఖర్చుచేయబడ్డాయి. అట్టి సెలవుల యాత్రలలో 31 వేలమంది బాల బాలికలు పాల్గొన్నారు. సెలకు రు 200 లోపు జీతాలుగల తల్లిదండ్రుల పిల్లలకుఈ యాత్రల్లో పాల్గొనవలసిన అవకాశం లభించుతుంది.

4. వివిధ రాష్ట్రాలలో రాత్రిళ్లు విశ్రాంతి యాత్రలు తలదాచుకొనేందుకు 28 శరణాలయాలను నిర్మించడానికి రు 5 లక్షల 26 వేలు ఖర్చు అయింది.

5, పేదు వర్గానికి పట్టనేత, చేనేత, తదితర వర్గీకరణలలోశిక్షణ-ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పడానికి కార్యక్రమం రూపొందించబడింది. ఇంతవరకు31 పరిశ్రమలు స్థాపించడానికి మంజూరుచేయబడితే అందులో 40 మాత్రమే ప్రారంభించ బడినాయి. ఇందులో 1200మంది స్త్రీలకు, వికలాంగులకు జీవనోపాధి కల్పించబడింది. ఇందుకు 33 లక్షల 19 వేలు వ్యయమైంది.

6, కొద్దిపాటి తదుపు కలిగిన స్త్రీలకు మిడిల్ స్కూలు, లేదా స్కూలుపైవలె, మెట్రిక్ పరీక్షలకు తర్ఫీదు చేయడానికి 3 సంవత్సరాల సంక్షిప్త కోర్సులను ఏర్పాటు చేశారు. ఇంత వరకు 16,500 మందినితర్ఫీదు చేయడానికిగాను, 722 చోట్ల ఇటువంటి కోర్సులు నెలకొల్పబడినాయి.ఇందుకు రు2కోట్ల 5 లక్షల 15 వేలు ఖర్చు చేయబడింది.

7. సమగ్రమైనసమైక్యం చేయబడినపిల్లల సంక్షేమ కార్యక్రమాలను తృతీయ ప్రణాళిక క్రింద ప్రారంభించబడినాయి. 16 సంవత్సరాల వయస్సు గల్గిన పిల్లలు పాల్గొనడానికి వీలుగా 310 బాల్‌వాడీలు ప్రారంభించారు. అందుకు రు 10 లక్షల 27 వేలు అయింది.

ఇదీ, కేంద్ర సంక్షేమబోర్డు కార్యకలాపాల సంక్షిప్త వివేచిక. ఈకార్యకలాపాలను చూచినప్పుడు అర్థవంతమైన అదరణీయమైన కార్యక్రమంగానే స్త్రీకి కనబడతాయికానీఏలక్ష్యాలకోసం ఇవి ప్రారంభింప బడినయో ఆ మాత్రం నెరవేరలేదని స్పష్టమవుతుంది. ఈ కార్యక్రమాలు సమాజంలో అట్టడుగున పడి ఉన్న వారికి ఉపకరించడంలేదు. సామాన్యుల జీవితాలలో బాధలను తొలగించడం లేదు. అందుచేత ఈ సాంఘిక సంక్షేమ కార్యక్రమాలపాలిట సాంఘిక భద్రతా కార్యక్రమాన్ని పూర్తిగా సర్వంకోణ చేయవలసి ఉంటుంది.

ప్రధాన లోపాలు

అయితే, ఈ సంక్షేమ వదకాలలో ఉండే ప్రధాన లోపాలు ఏమిటి? మాతనంగా ఏర్పరచుకున్నకాళ ఎటువంటిలోట్లు జరుగకుండా జాగ్రత్తపడారి?

మొట్టమొదట విషయం: ఈ సంక్షేమ కార్యక్రమాలు ఎవరికోసమైతే ఉద్దేశ పబడినవో వారితో సంబంధం లేదు. వారి సలహాలు తీసుకొని ఇవి రూపొందించబడలేదు. అందువలన ఎక్కువ సందర్భాలలో నిరుపయోగమైన, అనాదరణీయమైన అనేక పథకాలు తయారుచేయడం, తరువాత వదలివేయడం జరుగుతూంది. అటువంటి వాటిలో పట్టుసూలు, పట్టుసేత కార్యక్రమాలను గ్రామాలలో తల పెట్టడం, ముడిసరుకు, మార్కెట్ లేక వాటిని అ తరువాత మూలపెట్టడం పేర్కొనవచ్చు.

రెండవ విషయం: కేంద్రప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వశాఖల మధ్య సమన్వయం లేదు. కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య అ సలే సమన్వయం లేదు. అందువలన చేసినపనే చేయడం, దుబారా, తరచు తలపెట్టిన కార్యక్రమాలు స్థగించి నిలిచిపోవడం జరుగుతున్నాయి. ఒక మంత్రిత్వశాఖ ఏమిచేస్తుందో మరోశాఖకు తెలియక పోవడం జరుగుతూంది.

పెనుకబడిన జాతులకోసం రూపొందించబడిన ఈ పదకాలు అమలు జరిగిన తీరు పరిశీలించినపుడు వారి వెనుకబడినతనం పోగొట్టడానికి బదులు, ఆ వెనుకబడిన వారిలో అనేక తరగతులను సృష్టించినట్లు చెప్పడానికి అనేక ఉదాహరణలున్నాయి.

మహిళా సంస్థలపట్ల అనాదరణ

స్వచ్ఛంద సంస్థలపట్ల సాంఘిక సంక్షేమ శాఖ ఉద్యోగులకు, కార్యకర్తలకు ఉన్న అభిప్రాయాలు, వారు అవలంబించే ధోరణిచూస్తే మొత్తం సంక్షేమ పథకాలను అమలు జేయడంలో భాగస్వాములుగా చూడటానికి బదులు తమకంటే తక్కువ వారుగా, తమ చేతి క్రింద పనిచేసేవారుగా చూడటం జరుగుతూంది. గ్రాంట్లు, సహాయాలు యివ్వడం, వారికి ఏదో ఒరగబెట్టినట్లు, ప్రత్యేకాభిమానం చూపినట్లు చూడటం పరిపాటి అయింది.

అంతేకాదు ప్రభుత్వయంత్రాగంలో పనులు జరగాలంటే అవలంబించవలసిన అన్నివద్దతులు- అంటే ఆక్రమింపులు, ఏపారసులు, చుట్టూ తిరిగి మంజూరు చేయించుకొనే అవస్థలు మొదలైనవన్నీ తప్పడం లేదు. ఎక్కడో మారుమూల గ్రామంలో ఉన్న ఒక మహిళా సంక్షేమ సంఘానికి గ్రాంట్లు, సహాయాలు మంజూరు చేయించుకోడానికి అవలంబించవలసిన క్లిష్టమైన, తలనొప్పి కల్గించే పద్ధతులు చాలా యిబ్బందికరంగా తయారవడం సహజం. ఈ కర్యకాండ అంతాపూర్తి అయ్యేసరికి గ్రాంటు వచ్చేసరికి, మొదటవున్న ఉత్సాహం, చొరవ సకాలంలో సహాయం అందక నీరు కారిపోతున్నాయి.

మురిగిపోతున్న నిధులు

ఈ కారణాలవలననే పంచవర్ష ప్రణాళికాకాలాల్లో సాంఘిక సంక్షేమానికి కేటాయించబడిన నిధులు కూడా (మొదటి ప్రణాళికలో రు 4 కోట్లు రెండవ ప్రణాళికలో రు 4 కోట్ల 75 లక్షలు, తృతీయ ప్రణాళికలో రు28 కోట్లు పూర్తిగా వినియోగించబడలేదు.)

ఈ ఖర్చుచేసిన వాటి ధోరణి చూస్తే ఇంకా అనేక అవకతవకలు, అసంగత విషయాలు బైటపడతాయి.

ఈ సాంఘిక సంక్షేమబోర్డు యిచ్చిన గ్రాంటులు ఏడాదికి సగటున రు 55 లక్షలు మాత్రమే. ఇది నిజంగా చాలా తక్కువ మొత్తమనే చెప్పవలసి ఉంటుంది. దాదాపు 2 కోట్ల 51 లక్షలు సంక్షిప్తకోర్సులకు ఖర్చు పెట్టారు. ఇంతవ్యయం అవసరాన్నర లేకుండానే పెద్దనగరాలలో పట్టణాలలో ఈ పదకాల్ని నడుప వీలున్నది. సులభైనదికూడా. ఉత్పత్తి - శిక్షణ కేంద్రాలు నెలకొల్పడానికి"సహాయకావాలిమ్మో"అనివల్లెటూళ్లలోను, పట్టణాలలోనుకూడా ఎంతో ఆరాటపడుతున్నారు. అవసరం ఉందికూడా. కానిఇందుకు యిచ్చిన గ్రాంటు రు 33 లక్షల 14 వేలు మాత్రమే. ఈ మొత్తం. సుమారు1000మంది స్త్రీలకు వృత్తిశిక్షణ, జీవనోపాధి కల్గించడానికి మాత్రమే తోడ్పడింది.

రాజకీయ పక్షపాతం

సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు రాజకీయ వర్గ, కుల, మత విభేదాలు ఏమీ లేవని ఈబోర్డునిర్వాహకులు, అధికారులు నిరంతరం చెబుతూ ఉంటారు. కాని గ్రాంట్లు పొందుతున్న వారెవరో, ఏ సంస్థలో పరిశీలించి చూస్తే ఈ మాటలు ఆదరణలో ఎంతవరకు అమలు జరుగుతున్నాయో బోధపడుతుంది. కేంద్ర సంక్షేమ బోర్డు నిధులు గత నది సంవత్సరాలలో ఈ క్రింది సంస్థలకు ఈ విధంగా ముట్టాయి.

భారత సేవక్ సమాజ్	16 లక్షలు
అలిండియా విమెన్స్ కాన్ఫరెన్సు	15 "
కస్తూరిబాగాంధి స్మారకనిధి	12 "
శిశు సంక్షేమ భారతీయ సమితి.	10 "
గ్రామీణ మహిళాసంఘం	11 "

దీనినిబట్టిచూస్తే చెప్పేమాటలకు, గ్రాంట్లు యిచ్చే వద్దతికి ఏమీ సంబంధం లేనట్లు స్పష్టం. రాజకీయపక్షపాతం చూపబడుతోంది. ఈ గ్రాంట్లు యిచ్చే విషయంలో ఒక ట్రేడ్ యూనియన్‌సు కాని రైతు సంఘాన్ని సంప్రదించినట్లు ఎక్కడ కనబడదు. గ్రామీణ మహిళా సంఘం ధనికుల, మాజీ జమీందార్ల సంస్థ ఈ విధంగా గ్రాంట్లను పద్ధతిమోగం అనుబంధమే కలదని స్వీకరించదు. అలాగే కొందరు స్త్రీలు కూడా అత్తగారిని తమగృహప్రవేశంతో పాడే గంగా ప్రవేశం చేయించితే బాగుండుననే దృష్టికోణంతో ఉంటారు. ఎప్పటికప్పుడు తాము పొందిన అగచాట్లకే ఇతరులను గురిచేస్తారు. ఈ నాటి కోడలు, రేపు అత్తగారయి తాననుభవించిన కష్టాలను మరచికోడలిని శాసించి ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటుంది.

తరతరాలుగా అనుభవించిన అజ్ఞానాంధకారంలో వీరి మానసిక పరిధులు సంకుచితమై పోయాయి.

అసహనము, ఈర్ష్య, ద్వేషమూ వారిని ఆవరించాయి. స్త్రీలు ఈ దౌర్భాగ్య స్థితివలన తమకు తామే అపకారం చేసుకుంటున్నారు. సాంఘిక వ్యవస్థల నిర్మాణంలోని లోపమే ఇందుకు కారణమనుకుంటూ, హెచ్చు తగ్గులు, అసమానతలు, అసర్థతలు, కల్పించిపోషించే వ్యవస్థలో ఈ పరిణామాలన్నీ సంభవం.

ఆమె ఏడ్చులో వ్యక్తి చరిత్ర వెనుక నిగూఢంగా దాగిన సాంఘిక చరిత్ర ఎంతో వుంది అత్తవారికి తనకు ఏమాత్రం జేబాధిపాయం వచ్చినా స్త్రీని శాసించి కన్నవారి గడప త్రొక్కవద్దనే హక్కును సమాజం పురుషునికి ప్రసాదించింది. అలాంటి హక్కునే ఆమేతర్ధ వినియోగించుకుంటున్నాడు. ఏదేనుకు కూడా స్వతంత్రంలేని దైన్య జీవితాన్ని ఆమె అనుభవిస్తోంది.

నా డైరీలో ఒక పేజీ

"కనకవల్లి"

సాయంకాలం మనస్సును కలచిన సంఘటన. కష్టాలు, కష్టాలుకూడాకాదు. చిన్న చిన్న చికుకులు ఏడుకొంటోంది ఒకామె. గంపనిండా పేర్చింది. గంపప్రక్కనే కూర్చుని ఆకాశంకేసి నమస్కారం చేసింది. ఆమె నోటినుండి వస్తున్న ధ్వని వస్తోంది. కాని, అది ఏడ్పో, నవ్వో తెలియలేదు. పరిశీలించి చూడగా ఆమె ఏడుస్తున్నట్లనిపించింది. కొంచెం దగ్గరకు వెళ్ళాలని పించింది. "గంప ఎత్తమంటావామ్మా" అన్నాను పద్దమ్మ తేలికగానేవుంది. అంటూ ఆమె ఉరికి పడింది. దగ్గరకు వెళ్లాను. ఆమె కళ్ళు ఎర్రబడి వున్నాయి. చెక్కిళ్ళ బిందా కన్నీరు కారి వుంది. "ఎందుకమ్మా ఏడుస్తున్నావు" అనడిగా. "అమ్మా ఏమి చెప్పను అమ్మకు జబ్బుగా వుందని కాస్త వచ్చింది, అయన నాతో చెప్పకుండా దాచి వుంచాడు. మా మరదిచెప్పాడు ఆ ముక్కైనా, నాలుగేళ్లు దాటాయమ్మా పెళ్ళయి. నన్ను పోనియ్యమ్మా వాళ్లు, అత్త మామలూ, మగడూ! అమ్మ కన్నది పెంచినది. అమ్మ ఏమైనదో! అమ్మను చూడలేను కదా, ఎత్తనూకూడాసుకోలేదు!

ఆమెఏడ్పు ఎవరిస్పందనకైనా కదల్చివేస్తుంది.

స్త్రీలు తరతరాలుగా పరాధీనులుగా జీవిస్తూ వచ్చారు. సంఘం వారి మనతలను, ఆకాంక్షలనుసాపేక్ష కట్టుబాట్లనే ఇనుపటంలో బిగించింది పరాధీనత అంటే న్యాయమైన, సహజసిద్ధమైన భావాలను అణచిపెట్టడం, ఆమె స్వంత అభిప్రాయాలకు అశయాలకూ విలువ నివ్వకపోవడమూ, తల్లిగా, చెల్లిగా, భార్యగా ఆమె అందరికీ తన ప్రేమను అందిస్తుంది. కాని ఆమె ప్రేమలోని ఉదాత్తతను స్వార్థప్రయోజనాల కనుగుణంగా మాత్రమే స్వీకరించడం జరుగుతుంది. తల్లుడుగా, భార్యలుగా, చెల్లెండ్రుగా వారిని. సామూహికంగా చూసికలనగా చూడటం తటస్థిస్తుంది.

పాశ్చాత్య న్యాయసూత్రాలప్రకారమే ఇవంతా. చెల్లెలిని ఎంతగానో ప్రేమించుతున్న అన్నగారు తాను అనిపిస్తే వరుడైనా, తనచెల్లెకి కారణాంతరాలవల్ల రెండోవివాహం జరిపించవలసివస్తే అంగీకరించేందుకు సిద్ధంగా కాదేదు తనతల్లిపైన తనకుగల మమతాను బంధాలను మన్నించేభర్త, తనభార్యకుకూడా అమెతల్లిపై అలాంటి

మంగళగిరి సెకండరీస్కూలు వార్షికోత్సవం

మంగళగిరి, ఏప్రిల్ 9

గుంటూరు జిల్లా మంగళగిరి చింతక్రింది కనకయ్య హయ్యరీ సెకండరీ స్కూలు 17 వ వార్షికోత్సవము, 8 వ తేదీ సాయంత్రం స్కూలు ఆవరణలో జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి ఐ.ఎ.యస్. గారి అధ్యక్షతను జరిగింది. స్కూలు కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. వీరాస్వామి పతాక వందనం స్వీకరించారు.

సభకు అధ్యక్షత వహించిన కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారిగారు మాట్లాడుతూ, విద్యార్థులు తల్లిదండ్రులు తమ బిడ్డలకు మంచి నడవడికను శిక్షిస్తుదుకూవుచూడాలని తమ బిడ్డలను స్కూలుకు పంపటంతో సంతృప్తిచెందక వారు విద్యలో ఎంతవరకు రాణించగలుగుతున్నదీ గమనించుకూ వుండాలన్నాడు. ఇవి ఎప్పటికప్పుడు తెలుసుకొనుటకు వీలుగా పేరెంట్సు అసోసియేషనులు యేర్పడుకొని నెల కొక సారి సమావేశమై తనిఖీచేస్తుండాలని అన్నారు

తరువాత స్కూల్లో ఆయా సబ్జెక్టులలో మంచి మార్కులు తెచ్చుకొన్నవారికి అసులలో నైపుణ్యం ప్రదర్శించిన వారికి ఒక్క రోజు కూడా సెలవుపెట్టకుండా స్కూలుకు హాజరైన విద్యార్థులకు స్కూలుకమిటీ అధ్యక్షుడు శ్రీ వి. వీరాస్వామిచే బహుమతులు వంచిపెట్టబడినవి.

స్కూలు హెడ్‌మాష్టరు శ్రీ కె. వి. ప్రియానందంగారు స్కూలు సాధించిన గణనీయమైన కృషిని గురించి వివేచిక సమర్పించారు.

తరువాత వైజ్ఞానికప్రదర్శనలు జరిగాయి.

శ్రీమతి హజ్రా బేగమ్

[భారత మహిళా జాతీయ సమాఖ్య నాయకురాలు]

ప్రఖ్యాత విప్లవకారిణి సుహాసినీ గంగూలీ

1929-30 సంవత్సరాల మధ్య బెంగాల్‌లోని చిట్టగాంగ్‌లో బ్రిటిష్ ప్రభుత్వ ఆయుధాగారాన్ని కొల్లగొట్టి మనదేశ స్వాతంత్ర్య పోరాటంలో విప్లవకారులు ఒక మహోజ్జ్వలచరిత్రను నిర్మించారు. ఈ విప్లవకారులకు రక్షణఇవ్వడమేకాకస్వయంగా పెర్రర్లిస్టు ఉద్యమంలోపాల్గొన్న వీరవనిత శ్రీమతి సుహాసిని గంగూలీ, శ్రీమతి సహాసినీ ఇటీవల మరణించిన విషయం బహుశా ఎక్కువ మందికి తెలియకపోవచ్చు. విస్మరించ వీలులేని శ్రీమతి సుహాసినీ విప్లవ జీవిత చరిత్రను పాఠకులకు అందిస్తున్నాం:

ప్రఖ్యాత చిట్టగాంగ్ ఆయుధగారం దోపిడీ కేసులో పాల్గొన్న వీరవనిత కుమారి సుహాసినీ గంగూలీ, చిట్టగాంగ్‌లోని ప్రభుత్వ ఆయుధగారాన్ని బెంగాల్ విప్లవకారులు కొల్లగొట్టారు. అతరువాత జలాలాబాద్ కొండపై ఈ విప్లవకారులకు, ప్రభుత్వ సైనికులకు పెద్ద పోరాటం జరిగింది. అందులో చాలామంది విప్లవకారులు మరణించారు. అతరువాత కొంతమంది పట్టుబడ్డారు, మరికొంతమంది ఫ్రెంచి ప్రాంతమైన చంద్రనగూర్‌లోకి పోయి తలదాచుకున్నారు.

కుమారి సుహాసినీగంగూలీ అంతవరకు కలకత్తాలోని ఐదిరాంధ పాఠశాల సూపరింటెండెంటుగా, ఎంతో పెద్దజీతంసంపాదించుకుంటూ ఉండేది. చిట్టగాంగ్ ఆయుధాగారం దోపిడీ గురించి విన్న సుహాసిని వెంటనే తన వదవికి రాజీనామాయిచ్చి చంద్రనగూర్ వెళ్ళి అక్కడ ఒక ఐది వంటలమ్మ ఉద్యోగంలో చేరింది.

ఇదంతా ఎందుకంటే అక్కడ తలదాచుకొంటున్న విప్లవకారులకు ఆశ్రయం కల్పించడం కోసమే. ఈ విషయం సి. ఐ. డి. లకు తెలిసి పోయింది. కాని వారు ఏమీ చేయగలరు? ఫ్రెంచి ప్రాంతంలోకి వారు అడుగు పెట్టకూడదు. రాజకీయ శరణార్థులను వెళ్ళి పట్టుకోడానికి వీలువడదు.

ఇది ఇలా ఉండగా, 1930 నవంబరులో బెంగాల్ గవర్నరు రక్కాను సందర్శించడానికి వెళ్ళాడు. అతనితో పాటు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ఉన్న ఒక తెల్ల ఉద్యోగి వెళ్ళాడు. రక్కాలోని ఒక పాఠశాలను చూడటానికి గవర్నరు పరివారం వెళ్ళినప్పుడు ఎవరో ఒక విప్లవకారుడు రివాల్వరుతో కాల్పులు జరిపేసరికి గవర్నరు దాటిపోయాడు. పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ అక్కడికక్కడే మరణించాడు. కాని విప్లవకారుడు మాత్రం దొరకలేదు. పట్టవగలే తప్పించుకొనిపోయాడు.

దీనితో అనాటి బ్రిటిష్ పోలీసులకు తలకొట్టినంతనది అయింది. చిట్టగాంగ్ ఆయుధాగారం దోపిడీలో పట్టుపడకుండా పారిపోయిన విప్లవకారులను కూడా పట్టుకుంటేతప్ప ఈ విప్లవోద్యమాన్ని అణచివేయలేమని నిశ్చయించి ఒక రోజు రాత్రి సైన్యంతో తుంద్రనగూర్‌పై దాడిచేసి ఒక విప్లవకారుని కాల్చివేశారు. మిగిలినవారిని కొట్టారు. సుహాసిని గంగూలిని స్పృహతప్పి పోయేవరకు కొట్టారు.

వీరందరిని పట్టుకొని కలకత్తాతీసుకొని వచ్చి అలీపూర్ జైలులో ఉంచారు. వీరిపై కేసువిచారణ జరిగింది. సుహాసిని మాత్రం విడుదల అయింది.

ఫ్రెంచి ప్రాంతంలో తలదాచుకుంటున్న రాజకీయ శరణార్థులను అక్రమంగా అరెస్టు చేసినందుకు హైకోర్టులో అనాటి బ్రిటిష్ పోలీసుఅధికార్లపై కేసు పెట్టాడు. ఈకేసుఇలా విచారణ జరుగుతుండగానే సుహాసినిపై కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. కాని బెంగాల్ ఆర్డినెన్సుక్రింద తిరిగి ఆమెను అరెస్టు చేసింది.

1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో సుహాసినీ గంగూలీ పాల్గొన్నారు. ప్రభుత్వం ఈమెను ఈ ఉద్యమసందర్భంలో జైలులో నిర్బంధించింది. జైలునుంచి విడుదల అయిన తరువాత సుహాసిని కమ్యూనిస్టు పార్టీలో జేరింది. తిరిగి 1947 లో సుహాసినీని ప్రభుత్వం అరెస్టుచేసింది. కలకత్తాలో మతకలహాలు జరిగినప్పుడు ఈ కలహాలను అరికట్టడానికి ఎంతగానోసుహాసినికృషిచేసింది.

శ్రీమతి సుహాసినీ తన జీవితాన్నంతను దేశంకోసం విప్లవోద్యమాలకోసం అర్పించింది. అనేకమందిని దేశసేవకు తమ జీవితాలను అంకితం చేసేటట్లు ఉత్తేజితులను చేసింది. మహిళా లోకానికి శ్రీమతి సుహాసిని గంగూలీ విప్లవ జీవితం చిరస్మరణీయమైనది.

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్‌కు అనుబంధంగా తెనాలిఫిలింఫాన్స్ అసోసియేషన్, శ్రీ పొట్టూరి నాగేశ్వరరావు అధ్యక్షులుగా, ఏర్పడింది."

* * *

నూజివీడు పంచాయతీ సమితిలోని రమణక్కపేట గ్రామ పంచాయతీ 1964-65 కు నూజివీడునూరుపాళ్ళువన్నులువసూలుఅయ్యాయి

మనలో మనం

భారత మహిళా జాతీయ సమాఖ్య నాయకురాలు శ్రీమతి హజ్రా బేగం, మహిళా సంక్షేమ కార్యక్రమాలగురించి వ్రాసిన విమర్శనా వ్యాసం ఈ వారం యిస్తున్నాము. చాలామంది సోదరీమణులు తమ తమ ప్రాంతాలలో మహిళా సంక్షేమ సంఘాలలో పనిచేస్తున్న వారు. సన్నిహిత సంబంధం కల్గినవారు ఇందుపై తమ అభిప్రాయాలను తెలియజేయగోరుతున్నాము.

... ...

శ్రీమతి "కనకవల్లి"గారి 'నా డైరీలో ఒక పేజీ'ని వారం వారం ఇకముందు మహిళాభ్యుదయం ప్రకటించుతుందని తెలుపడానికి సంతోషించుతున్నాం.

... ...

మన స్వాతంత్ర్యోద్యమంలో ఒక ప్రముఖ స్థానం ఆక్రమించిన పెర్రరిస్టు విప్లవోద్యమంలో పాల్గొన్న వీరవనిత సుహాసినీ గంగూలీ. ఆమె జీవితచరిత్రను పాఠకులు ఆసక్తితో చదువుతారని ఆశిస్తున్నాం.

చల్లపల్లి చక్కెర ఫ్యాక్టరీలో చెరుకు కటింగ్ పర్మిట్లు

అధికారుల సమక్షంలో ఒడంబడిక

చల్లపల్లి, ఏప్రిల్ 9

చల్లపల్లి చక్కెరఫ్యాక్టరీ మేనేజిమెంటుకూ చెరుకు ఉత్పత్తి దారులకూ మధ్య, కటింగ్ పర్మిట్ల విషయంలో, కేన్ డిపార్టుమెంటువారి సమక్షంలో, మొన్న ఒడంబడిక కుదిరింది.

చల్లపల్లిరాజాగారికి చెందిన వందదార ఫ్యాక్టరీక్రింద పుత్పత్తిదారులయిన ఒకవర్గం రైతులకు కటింగు పర్మిట్లుయివ్వక ఇబ్బంది పెట్టటం, దానిమీద ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పించటం, డిప్యూటికేన్ కమీషనర్ విచారించి అక్రమాలు జరిగినవని గుర్తించి, కటింగు పర్మిట్లు ఇచ్చే అధికారం ఫ్యాక్టరికి లేకుండాచేసి కేన్‌డిపార్టుమెంటు ఇన్‌స్పెక్టరు తయారు చేసిన లిస్టు ప్రకారం కటింగు పర్మిట్లు ఇచ్చే ఏర్పాటుచే సినట్లు పాఠకులకు విదితమే.

కాని, ఫ్యాక్టరీ వారి మాటలు నమ్మి చెరుకు వేసిన అనేకమంది కొత్త రైతులు, బెల్లానికి కూడా ధరలు లేక పోవటంతో, చాలా ఇబ్బందులకు లోనయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితినంతా సమీక్ష చేసుకొని, చెరకు పుత్పత్తిదారులందరి (పాత, క్రొత్త) ప్రయోజనాలు రక్షించుటకు తాము సిద్ధమేనని. అయితే, మానేజిమెంటు వారు, షుగర్ కేన్ డిపార్టుమెంటువారు, రైతు ప్రతినిధులు గల రౌండు టేబిలు సమావేశంలో కూర్చుని పెద్ద మనిషి తరహా ఒడంబడికకు దుడ్డుకొని, ఆ ఒడంబడికను ఫ్యాక్టరీ వారు తు. చ. తప్పక అమలు పర్చాలని రైతు ప్రతినిధులు డిప్యూటీకేన్ కమీషనర్‌కు ప్రతిపాదించారు. మానేజిమెంటువారు సమావేశానికి అంగీకరించినందున ఏప్రిల్ 7 వ తేదీన ఫ్యాక్టరీ ఆవరణలో డిప్యూటికేన్ కమిషనర్, వ్యయ్యారు ఇన్‌స్పెక్టరు, ఇతర అధికారులు, రైతుల తరపున శ్రీ చంద్ర రామలింగయ్య, శ్రీ తుమ్మల వెంకటరత్నం, శ్రీ మాలెంపాటి బాలాస్కరరావు, శ్రీ కంఠంనేని అచ్యుతరామయ్య కేన్‌డెవలప్‌మెంటు కౌన్సిల్ చైర్మన్ శ్రీ మాలెంపాటి శ్రీరాములు గారలు పాల్గొన్నారు.

మానేజిమెంటువారికి రైతుల ప్రతినిధులను కుదిరిన ఒడంబడిక ప్రకారం, పాత క్రొత్త అనే విభేదంలేకుండా ప్రతి ఉత్పత్తిదారుకు 55 టన్నులకు ఒక పర్మిట్ చొప్పున ఇవ్వవలయునని. అయితే పాతవారికి ఏ పరిస్థితులలో ఇప్పుడు ఇచ్చిన కటింగు పర్మిట్లకంటె తక్కువ ఇవ్వరాదని పాత, క్రొత్త వారికి 15 టన్నులలోపు ఎగ్రిమెంటు ఇచ్చిన చిన్న రైతులందరికి రోజుకు 1 కటింగు పర్మిటు చొప్పున వెంటనే ఇవ్వవలయునని, అయితే ఫ్యాక్టరీ కెపాసిటీ ననుసరించి ఫ్యాక్టరీ కమతాలనుండి వచ్చే చెరుకుతో కూడా కలుపుకొని రోజు 1 కి 1000 టన్నులకు మించి ఏ పరిస్థితులలోను పర్మిట్లు ఇవ్వరాదని ఇప్పుడు ఫ్యాక్టరీ లాలూచీవలన దొంగవర్మిట్లమీద తోలిస్తున్న సుమారు 5000 టన్నులు చెరుకును వెంటనే ఆపివేయాలని, ఏర్పాటయింది. దొంగ పరిమిట్లమీద వచ్చే చెరకును గూర్చిగాని న్యాయంగా పర్మిటుకు అర్హత వున్నవారికి పర్మిటు రాని సందర్భాలలోగాని మానేజిమెంటు దృష్టికితీసుకువస్తే తక్షణం అలాంటి కేసులు న్యాయంగా పరిష్కరిస్తామని మానేజరు హామీ ఇచ్చారు. ఈ ఒడంబడిక ఈ నెల 12 వ తేదీ నుంచి అమలులోకి రావాలని ఒడంబడిక సక్రమంగా అమలు జరుగుచున్నదీ లేనిదీ విచారించుటకు ఒడంబడిక అమలు జరపటంలో సాధక బాధకాలు వున్న పరిశీలన చేయుటకు యీ నెల 10 వ తేదీన తిరిగి రౌండు టేబులు సమావేశం జరుపు కోవాలని నిర్ణయించుకోవట మైనది.

ఈ ఒడంబడిక ప్రకారంకూడా ఎగ్రిమెంటు తీసుకొన్న పాత, క్రొత్త ఉత్పత్తిదారులు చెరుకు అమ్మటకు ఏప్రిల్, మే మాసములు పూర్తిగా ఫ్యాక్టరీ అడవలసి వుంటుంది. పాత గ్రోయర్సు ఇందువల్ల తమ ప్రివ రెన్సును కొంత వదలుకొని క్రొత్త గ్రోయర్సుకు కూడా అవకాశం ఇవ్వటంలో రైతు ప్రతినిధులు పార్టీ విభేదాలు లేకుండా మొత్తం ఉత్పత్తిదారుల ప్రయోజనాలను విశాలదృక్పథితో ఆలోచించి పై నిర్ణయాన్ను కలుగజేశారు.

ఈ సమస్యను పరిష్కరించుటలో కేన్ డిపార్టుమెంటువారు ప్రదర్శించిన నిష్పాక్షికతపై అందరికీ రైతులు కృతజ్ఞత తెల్పుతున్నారు.

త్రోవగుంట సభలో ఎన్. టి. సి. కార్మికులకు విరాళాల సేకరణ

త్రోవగుంట, ఏప్రిల్ 10

ఒంగోలు తాలూకా త్రోవగుంటలోని ఐ. యల్. టి. డి. కంపెనీవద్ద యిటీవల ఒంగోలు ఎన్. టి. సి. కార్మికుల సమ్మెకు సానుభూతులను తెలియజేస్తూ ఐ యల్.టి.డి. కంపెనీ వర్కర్సు యూనియన్ వారు శ్రీకరవది వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిపారు. సభలో యూనియన్ కార్యదర్శి శ్రీ బోడపాటి లక్ష్మయ్య, ఒంగోలు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టరు వి. వి. యల్, నారాయణ, ఎన్. టి. సి. లేఖకు యూనియన్ కార్యదర్శి శ్రీ మిడపల వె

ఆసియా అంతటికీ అమెరికా కలిగిస్తూన్న ముప్పు: శ్రీ కృష్ణమీనన్ హెచ్చరిక

బొంబాయి, ఏప్రిల్ 11

"వియత్నాం రంగానికి అదనంగా తన బలాలను సంపరదంద్వారా అమెరికా అక్కడి పరిస్థితిని మరింత విషమింపజేస్తున్నది ఆ రంగంలో విదేశీ శోక్యాన్ని నివారించకపోతే పెద్ద యుద్ధం విరుచుకుపడే ప్రమాదంవుంది మొత్తం ఆసియాఖండానికే అందువల్ల ముప్పు ఏర్పడవచ్చు" అని శ్రీ వి. కె కృష్ణమీనన్ నేడిక్కడ ఒక బహిరంగ సభలో హెచ్చరించారు

మండల కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ వియత్నాం పరిస్థితిని గురించి ప్రస్తావించి, ఇటీవల అమెరికా అధ్యక్షుడు జాన్సన్ చేసిన ప్రకటనగతంలో తాను అవలంబించినవైఖరిని అమెరికాకొంత మార్చుకొన్నదనడానికి సూచనగా అయన పేర్కొన్నారు

"వియత్నాం పరిస్థితి పీకణంలో నుంచి ప్రమాదకరితంగా మారవచ్చు అక్కడ అన్ని రకాల విదేశీ శోక్యాన్ని నివారిందకపోతే యుద్ధం విరుచుకుపడి మొత్తంఆసియా శేముప్పు ఏర్పడినా ఆశ్చర్యంలేదు

అమెరికా ఇంకా అక్కడికి అదనంగా బలగాలను సంపదంచడం ఉత్తర వియత్నాంనగరాలపై బాంబులవేయటం సైగాన్‌లోనిస్థానికసైనికాధికారులకు ప్రమాదకరమయిన అయోమాన్ని సష్టించేయటంద్వారా పరిస్థితిని అమెరికానివమించేస్తున్నది. మొదట వియత్నాంలోని ఇరువర్గాల ప్రజలమధ్య ప్రారంభమయిన అంతర్యుద్ధం అది" అని అయన అన్నారు.

సోవలిజం, తదన్య విధానాలు విధానం విషయంలో నెహ్రూ అనంతరం ప్రభుత్వం విధానంలో పెద్ద మార్పు ఏదీ రాలేదని అన్నారు. అయితే ప్రభుత్వం తీసుకున్న కొన్ని చర్యలు విమర్శకు గురయ్యాయని చెప్పారు.

'సోవలిజం, తదన్య విధానం విషయంలో ప్రాథమిక మయిన మార్పులు రావడానికి వీలులేదు

"మనజాతి ప్రకటనకానికి అవిధానాలు అవసరం,ఆ విధానాలు కొంతమంది వ్యక్తుల విధానాలు కావు ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు కనుగుణంగా రూపొందించబడిన విధానాలవి" అని అన్నారు.

షేక్ అబ్దుల్లా ప్రచారంవల్లగాని, మరొకరి ప్రచారం వల్లగాని భారత దేశంపై అరబ్ రాజ్యాల కున్న వైఖరి ఏమీ మారటం లేదన్నారు.

షేక్ అబ్దుల్లాకు అరబ్ రాజ్యాలలో గౌరవ మర్యాదలు ఇస్తున్నారంటే అందుకు కారణం అయన భారతీయుడు కావడమే.

సోవలిజం, తదన్య విదేశాంగ విధానం వలన వ్యతిరేకం విధానం - అనే సూత్రాలకు భారతదేశం కట్టుబడి వున్నాయన్న అరబ్ దేశాలకు మనపైవున్న నమ్మకం పోదని చెప్పారు

మరణించిన పోలీసులకు రాష్ట్రపతి బిరుదులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

భారత-చైనా సరిహద్దు సంఘర్షణలోని కొండలవల్ల మరణించిన పంజాబ్ పోలీసు సబ్ ఇన్స్పెక్టరు దవాన్ సింగ్‌కు శౌర్యతత్వానికి బిరుదు నిచ్చారు. అయన గానించిన సాహస కృత్యాలకు యీ బిరుదును ఇచ్చారు. గోస్వామి అనే జుంగోత్ర పోలీసునకుగూడా యీ బిరుదును యివ్వడం జరిగింది.

డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలో భారత్ ఏ జయం

బెంగుళూరు, ఏప్రిల్ 11

ఇండియా-ఇజ్రాయిల్ మధ్య డేవిస్‌కప్ టెనిస్ టోర్నమెంట్‌లో "ఎ" డబుల్స్ పైనల్స్ టెన్నిస్ పోటీ జరిగింది, అదిన మూడు అటలలో ఇండియా జట్టు గెలిచింది.

షేక్ అబ్దుల్లాకు అబ్దుల్ హమీద్ ఖాన్ ఆహ్వానం

రావల్పిండి, ఏప్రిల్ 11

తమ స్వయం నిర్ణయాధికార, లక్ష్యసాధనకై చేసే ప్రయత్నంలో తనకోసంలని పనిచేయవలసినదంటూ షాక్ అక్రమిత కాశ్మీర్ "ప్రభుత్వ అధ్యక్షులు" అబ్దుల్ హమీద్‌ఖాన్ షేక్ అబ్దుల్లాకు ఒక ఆహ్వానాన్ని పంపించాడు. హోక్‌యాత్రకు తన్న యితర దేశాలకు వెళ్ళడానికి అబ్దుల్లా ప్లాన్ పోయిను రద్దుచేయాలన్న భారత ప్రభుత్వ నిర్ణయం దృష్ట్యా తాను అబ్దుల్లాను ఆహ్వానించుతున్నానని నిన్న జరిగిన పత్రికా గోష్ఠిలో అబ్దుల్ హమీద్‌ఖాన్ అన్నారు

సహకార పద్ధతిపై కాగితం మిల్లు

న్యూఢిల్లీ ఏప్రిల్ 11

మహారాష్ట్రలోని నాల్గు వందల ప్యాక్టరీలకలిని సహకార ప్రాతిపదికపై 36 వేల టన్నుల ఉత్పత్తి శక్తిగల కాగితం మిల్లు కొనడానికి నెలకొల్పుతున్నాయి. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి 15 కోట్లు ఖర్చవుతుంది.

కూచ్‌బెహార్ జిల్లా కాకినాడ తాలూకా అయుర్వేద వైద్య మందిలి ద్వితీయ వార్షికోత్సవం పామర్లకోటలో ఏప్రియల్ 22 వ తేదీన జరుగుతుంది.

ఆంధ్ర మునిసిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆర్గనైజింగ్ కమిటి

గుంటూరు ఏప్రిల్ 9

ఆంధ్ర మునిసిపల్ అండ్ లోకల్‌బోర్డు ఎంప్లాయీస్ యూనియన్ ఆరనైజింగ్ కమిటి కన్వీనర్ శ్రీ రౌతు నాగయ్యగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు :

ఆంధ్ర మునిసిపల్ అండ్ లోకల్‌బోర్డు ఎంప్లాయీస్‌యూనియన్ ఆరనైజింగ్ కమిటి సమావేశం 13-4-65 మంగళవారం 9 గంటలకు గుంటూరు మునిసిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆఫీసులో ఏర్పాటు చేయబడింది. దీనినే నోటీసుగా భావించి కమిటి సభ్యులు సమావేశానికి తప్పక హాజరు కావలసిందని కోరుతున్నాను ఎజెండా 1) 20-4-65 లేదీ కోర్కెల దినం జరుపుట, 2) ఎని తరన 3) ఇతరములు "

సంయుక్త కన్వీనర్లలో రెండవ వారయిన శ్రీ తుపాకుల సింహాచలం సంతకం పెట్టని కారణంగా శ్రీ రౌతు నాగయ్యగారే యీ పిలుపు విస్తున్నారు.

విజయవాడలో గాంధీ ఫిలిం ప్రదర్శన

విజయవాడ, ఏప్రిల్ 11

విజయవాడ గాంధీత్వ ప్రచార కేంద్రం అధ్వర్యాన 12-4-65 వ తేదీ సోమవారం సాయంత్రం గాంధీనగరంలోని శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో దిగువ కార్యక్రమాలు జరుగుతాయి సాయంత్రం 6 30 కు బహిరంగసభ. అధ్యక్షులు శ్రీ పాతూరి నాగభూషణం. ఉపన్యాసకులు శ్రీ మెర్కుర్ (స్వీడన్ దేశశాంతివాది) సాయంత్రం 7-15 నుండి గాంధీస్మారకనిధి వారు "గాంధీజీ అంతిమ యాత్ర, "అయన పుణ్యస్మృతి" కీ॥ శే॥ మన ప్రధాన మంత్రి', రవీంద్రనాథ టాగూర్ మొదలైన చిత్రాల ఫిల్మాలు ప్రదర్శిస్తారు.

13వ తేదీ గాంధీసర్వతంమీద సాయంత్రం 6-30 కుపార్థనలపై చలనచిత్రాల ప్రదర్శన వుంటుంది (వి.వి.)

"పచ్చిదగా"

వియత్నాం సమస్యపై జాన్సన్ ప్రకటన గురించి పీపుల్స్ డైలీ వ్యాఖ్య

పెకింగ్, ఏప్రిల్ 11

వియత్నాం సమస్యాపరిష్కారానికి ఎలాంటి షరతులూ లేకుండా సంప్రతింపులంటూ అమెరికా అధ్యక్షుడు జాన్సన్ చేసిన ప్రతిపాదన "పచ్చి దగా," అని చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక "పీపుల్స్ డైలీ" నేడొక సంపాదకీయాన్ని ప్రచురించింది

"అష్టర్వర్" అనే కలం పేరుతో వ్రాయబడింది

జాన్సన్ బేషరతుగా సంప్రతింపులంటూనే సందర్భశుద్ధిలేని మూడు షరతులను విధించుతున్నారు అని అ వ్యాసకర్త విమర్శించారు

దక్షిణ వియత్నాం స్వతంత్రంగా వుండాలనేది మొదటి షరతు అమెరికా సామ్రాజ్యవాదంపై దక్షిణ వియత్నాం ప్రజాపోరాటం విలువుదల రెండవ షరతు దక్షిణ వియత్నాంపై అమెరికా పెత్తనాన్ని యథాతథంగా కొనసాగించేందుకు సమతిలబడడం అనేది మూడవ షరతు అని అ రచయిత పేర్కొన్నారు.

"అమెరికన్ దురాక్రమణదారులు తమంతకు తాము అక్కణ్ణుంచి వైదొలగకపోతే, వారికి పూర్తి పరాజయం రానిపెట్టేవుంది. దివరకు వియత్నామ్ ప్రజలే వాళ్ళను తన్ని తగిలేస్తారు" అని అయన రాశారు.

జాన్సన్ పెడ్తున్న షరతులకు వియత్నామ్ ప్రజలు సుతరామూ అమోదిం జాలరు. అని అయన అన్నారు

విద్యుదాఘాతంపిల్ల విద్యార్థి మరణం

మదురై, ఏప్రిల్ 1

మదురై మునిసిపల్ కైర్మన్ శి యన్, రామకృష్ణన్ కుమారుడు జవహర్‌లాల్ (17 వయ॥) ఎలక్ట్రిక్‌షాక్ తగిలి చనిపోయాడు ఈరోజు వుదయం రేడియో పెడుతుండగా ఈ సంఘటన జరిగింది.

సైగాన్ పరిసరాలలో గెరిల్లాలతో పోరు 14 మంది ప్రభుత్వ సైనికులు హతం

సైగాన్, ఏప్రిల్ 11

ఈరోజు మధ్య వియత్నాంలో సాన్ మిధూన్‌కుదక్షిణంగా దక్షిణవియత్నాంప్రభుత్వ సైనికులు ఒక గెరిల్లా స్థావరంపై దాడిచేశారు వీరు తనకు అండగా విమానాలను కూడా తీసుకొని వెళ్ళారు.

ప్రభుత్వ సైనికులపై 14 మంది మరణించినట్లు నేడు సైగాన్‌లో ఒక ప్రభుత్వ ప్రకటన వెలువడింది గెరిల్లాలు 20 మంది చనిపోయారని వీరిలెక్క.

సైగాన్‌కు కొంత దూరంలో వున్న ఒక గెరిల్లా స్థావరాన్ని, ఒక శనివారాన్ని తమ సైనికులు, ప్రభుత్వసైనికులేకుండా' అక్రమించుకున్నారని గూడా ఆ ప్రకటనలో ప్రభుత్వం తెలియజేసింది

ఈ రోజు ఉత్తర వియత్నాంపై విమానదాడులు జరగలేదు

ద. వియత్నాం ప్రధాని షరతులు

ప్రజావిముక్తిసంఘటననుతనప్రభుత్వంగుర్తించడట

సైగాన్ ఏప్రిల్ 11

వియత్నాం సమస్యా పరిష్కారాని కంటూ దక్షిణ వియత్నాం ప్రభుత్వం నేడు కొన్ని షరతులను ప్రకటించింది

ఈ ప్రకటన దక్షిణ వియత్నాం ప్రధాని అని చెప్పబడుతున్న ఫాన్‌హాయ్ క్వాట్ సంతకంతో వెలువడి ది.

శాంతియుత పరిష్కారానికి బేషరతుగా సంప్రతింపులు ప్రారంభించవచ్చని ఎలుకూనే అలాంటి సంప్రతింపుల స్వభావం కేవలం ప్రాదేశికమైనదిగానే వుంటుందనీ, తమ ప్రాంత మంది వియత్నాంగ్ బలగాలనూ, వారి రాజకీయ అనీకర్లనూ ఉపసంహరించడం జరగాలని మేము డిమాండుచేస్తాం అని అయన యీ ప్రకటనలో చెప్పారు.

అధ్యక్షుడు జాన్సన్ బేషరతుగా సంప్రతింపులన్నారంటే, దాని అర్థం యిలాంటి షరతులు హామీలు లేకుండా పోరాట విరమణ అనికాదు అని అయన వ్యాఖ్యానించాడు.

ఈ విధమైన వ్రాతివనిక యేర్పరిచే అవసరం తమ ప్రభుత్వం సంప్రతింపులను నిర్దేశపరుతుందనీ, అయితే దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటనతో మాత్రం సంప్రతించేదిలేదనీ. అనడం ఆ సంఘటన కాదు గుర్తించడ లేదనీ అయన ఆ ప్రకటనలో తెలియజేశారు.

"మా ప్రభుత్వానికీ వియత్నాం ప్రజలకూ ఆ జాతీయ విముక్తి సంఘటనకు ఎలాంటి స్వంత ప్రతిపత్తిలేదు అది కమ్యూనిస్టుల సామ్రాజ్యవాద వ్యూహాలకు వినియోగపడుతున్న సాధన మాత్రమే" అని అయన అన్నారు.

విషాహారం ఫలితంగా 11 మంది తీవ్రఅస్వస్థత

తిరూర్, ఏప్రిల్ 11

ఇక్కడికి సమీపంలోని ఒక గ్రామంలో విషాహారం తిన్న ఫలితంగా తీవ్రంగా అస్వస్థులైన పదకొండుమంది గ్రామస్థులను నేడిక్కడ ఆసుపత్రిలో చేర్చారు. వీరిలో ఐదుగురుస్త్రీలు.

బొంబాయి సమీపాన భూకంపం

బొంబాయి ఏప్రిల్ 11

నిన్న సాయంత్రం బొంబాయికి 2150 కిలోమీటర్ల దూరాన రిక్టర్ రకమైన భూకంపం జరిగింది.

కచ్ శాఖ రేవులో దీపస్తంభం

గుజరాత్, ఏప్రిల్ 11

కచ్‌శాఖరేవులో జహాన్ అనే దీపస్తంభాన్ని ప్రారంభించారు. ఈ దీపస్తంభ నిర్మాణానికి 11 లక్షల రూపాయలు అయ్యాయి.

యు. పి. లో సైనిక శిక్షణాలయం

న్యూఢిల్లీ ఏప్రిల్ 22

ఉత్తరప్రదేశ్‌లో విన్నైన్‌కాల్ సమీపంలోని మోరఖాల్‌వద్ద ఒక సైనిక శిక్షణాలయాన్ని ఈ సంవత్సరం నెలకొల్పనున్నని నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

పంజాబ్ యూనివర్శిటీ సమ్మెదారుల అరెస్ట్

ఛండీఘర్, ఏప్రిల్ 11

వరవధిరోజులుగా ఇక్కడ సమ్మెకొనసాగిస్తున్న పంజాబ్ విశ్వవిద్యాలయం ఉద్యోగులు విశ్వవిద్యాలయం ఆవరణలో నేడు ప్రదర్శన జరిపిన సందర్భంలో 23 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

సమ్మె ప్రారంభమైన నాటినుండి ఇప్పటివరకు సమ్మె కొనసాగిస్తున్న విశ్వవిద్యాలయం ఉద్యోగులలో 62 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

విశ్వ విద్యాలయం ఉద్యోగులు కొనసాగిస్తున్న ఈ సమ్మె సందర్భంలో పోలీసు అధికారులు ఇక్కడ 144 వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలను జారీచేశారు.

ఈ నిషేధాజ్ఞలను ధిక్కరించి సమ్మెజరుపుతున్న ఉద్యోగులు నేడు యూనివర్శిటీ ఆవరణలో ప్రదర్శన జరిపారు

విశ్వ విద్యాలయంలో తమ విధి నిర్వహణలో వున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను నిర్వహించకుండా ప్రదర్శకులు అవరోధాలు కల్పించారని పోలీసులపై రాళ్ళు కూడా రువ్వారని పోలీసులు ఆరోపించారు

విధి నిర్వహణలో ఇక్కడవున్న మేజిస్ట్రేటు పోలీసు సూపరింటెండెంటుకు ఈ రాళ్లు తగిలాయని, ఒక పోలీసు జీపు చెడిపోయిందని అన్నారు.

వడగండ్లవాన బాధితులకు సాయం

హైదరాబాద్, ఏప్రిల్ 12

వరంగల్ తాలూకాలో ఇటీవలి వడగండ్ల వాన వల్ల నష్టపడినవారికి ప్రభుత్వం సహాయ కార్యక్రమాన్ని అరంభించాలని శిస్తు మాఫీ బకాయిల వాయిదా ఋణ సౌకర్యం కల్పించాలని కోరుతూ కాసనపల్లి శ్రీ ఎస్ మోహనరావుగారొక ప్రకటన చేశారు

చేనేత పరిశ్రమాభివృద్ధి వ్యయం తగ్గింపు అక్రమం

చేనేత సప్తాహ సభలో రాష్ట్ర చేనేత సహకార సంఘాధ్యక్షుని విమర్శ

విజయవాడ ఏప్రిల్ 11

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేనేత పరిశ్రమలపట్ల సానుభూతితో ఉన్నప్పటికి చేనేత పరిశ్రమాభివృద్ధికి మూడవ ప్రణాళికలో కేటాయించిన 640 లక్షల రూపాయలు 366 లక్షలకు తగ్గించివేయుట వలన చేనేత పరిశ్రమకు తీరని నష్టము కలిగింది ఈ విషయమునందు మా విజ్ఞప్తులు ఫలించలేదు. మూడవ ప్రణాళికలోని యీ ఆరుసంవత్సరాలలోనైనా హెచ్చుమొత్తాన్ని కేటాయించాలని ప్రభుత్వమును మరొకసారి అరిస్తున్నాము" అని ఆంధ్ర చేనేత సహకారసంఘ అధ్యక్షులు శ్రీ రాపర్తి జగన్నాధరావుగారు చేనేత సప్తాహాలలో స్వాగతోపన్యాసం యిస్తూ ప్రభుత్వాన్ని విమర్శించారు.

11 వ అఖిల భారత చేనేత సప్తాహ ఉత్సవాలు నేడు విజయవాడలో ఆంధ్రదేశ చేనేత సహకార సంఘం ఆధ్వర్యాన ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా ఆంధ్రజిఖానా క్లబ్‌లో ఏర్పాటు చేసిన చేనేత సహకార సంఘాలకు చెందిన 28 విక్రయశాలలు తెరువబడ్డాయి

ఆంధ్రదేశ చేనేత సహకార సంఘ అధ్యక్షులు శ్రీ రాపర్తి జగన్నాధరావు నేటి ఉదయం పతాకావిష్కరణ జరపటంతో ఈ ఉత్సవం పలాంభనంగా ప్రారంభమయింది.

రాత్రి 8 గంటలకు శ్రీ తిరువీధుల రామకృష్ణయ్యగారి అధ్యక్షతను జింఖానా క్లబ్‌లో ప్రత్యేకంగా వేసిన వందిరిలో బహిరంగసభ జరిగింది. ఈ సభకు సంస్కృతి వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావుగారు, తదితర చేనేత నాయకులు హాజరయ్యారు

తొలుత శ్రీ జగన్నాధరావుగారు స్వాగతోపన్యాసం చేశారు వారు తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

'ఆంధ్ర ప్రభుత్వంనుండి కేంద్ర ప్రాథమిక సహకార సంఘాలకు దాదాపు 45 లక్షల రూపాయలు రిబేటు స్కీముక్రింద రావలసియున్నది. ఈ మొత్తము సంఘముల పెట్టుబడినుండి రిబేటుకొరకు వెచ్చించబడినది అందువలన సంఘమునకు ఆర్థికవనరు తగ్గి పెద్దగా వస్త్రోత్పత్తిని చేయుంచి పద్యంలకు సరిపల్చించు స్థితిలో లేకుండాయున్నది. ప్రణాళికా కేటాయింపులో తగ్గి చినందువలన కలిగిన పరిణామస్థితులలో ఇకొకటి చేనేత సహకార సంఘాల అభివృద్ధికి సిద్ధపరచబడిన అనేక ప్రణాళికలు రద్దుచేయబడినవి. ఈ విధంగా చేనేత పరిశ్రమకు తీరని నష్టం కలిగింది.

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో చేనేత పరిశ్రమకుగాను ఆంధ్రప్రదేశలో కేటాయించ దలచిన మొత్తమునుగూర్చి ఆంధ్రప్రభుత్వము వారు నియమించిన పరిశీలక బృందము 15 కోట్ల రూపాయలు కేటాయించవలసినదిగా ప్రభుత్వమువారికి సిఫార్సు చేసియున్నారు నాలవ ప్రణాళికలో చేనేత పరిశ్రమద్వారా 800 కోట్ల గజాలగుడ్డ ఉత్పత్తి కావలసియున్నది మూడవ ప్రణాళికలో ప్రారంభిస్తున్న అదు సహకార నూలుమిలులు నాలో ప్రణాళిక మొదటి సంవత్సరములోనైనా ఉత్పత్తికి పూనుకోవలసినది. ఒక్కొక్క నూలుమిల్లుకు 80 లక్షల రూపాయలు కావలసియున్నది. చేనేత పరిశ్రమకు ఇకోదికంగా పెట్టుబడులు, నూలుసప్లయి, రంగులు రసాయనములు కావలసియున్నది. కనుక పరిశీలక బృందమువారు సిఫార్సుచేసిన విధముగా చేనేత పరిశ్రమాభివృద్ధికై 15 కోట్ల రూపాయలు ప్రత్యేకించుట ప్రభుత్వ ధర్మం.

చేనేత పరిశ్రమాభివృద్ధికేచేయు ఆర్థికసహాయాన్ని ప్రణాళికా వ్యయంతో సంబంధము లేకుండా భారీగ్రాను పరిశ్రమలకు ఇచ్చునట్లుగా వేరుగా ఇచ్చుట అవసరమని. అప్పుడు చేనేత పరిశ్రమకు కేటాయించిన అర్థికసహాయము తగినంతకు వీలువడదని మన ముఖ్యమంత్రి పలాన సందర్భములలో సూచించి యున్నారు అదేవిధముగా చేయవలయునని. కేంద్రములోను, రాష్ట్రములలోను చట్టబద్ధముగా చేనేత పోర్టులను ఏర్పాటుచేసి చేనేత పరిశ్రమాభివృద్ధికి ఇచ్చు ఆర్థికసహాయమును ఈ పోర్టులద్వారా ఇచ్చి పెద్దవలయనని కోరుచున్నాము."

తర్వాత అయన పవర్ మగాలను ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ విధానాన్ని ప్రస్తావించి అందువల్ల చేనేత పరిశ్రమకు ఎలా నష్టకరమో వివరించారు. రిజర్వ్ బ్యాంకునుండి వచ్చే సాయం చాలడం లేదన్నారు. మగ్గానికి సు 500లు ఆర్థికసహాయములుబాంగాలలించితే ప్రస్తుత ఉత్పత్తిని మూడు రెట్లు పెంచవచ్చునని. అయినా ఆట్టే సాయం రానందున పెంచలేకున్నామని విచారం వెలిబుచ్చారు.

సహకార రంగములో ఎద్దరాలికి అనుమతించిన అదు స్పిన్నింగు మిల్లులకు ఆర్థిక సహాయము ప్రస్తావించి యిలా అన్నారు

'ఈ విషయములో ప్రభుత్వమువారు నిర్ణయము తీసుకొనుటకు తాత్సం చేస్తున్నారు ఈ మిలులకు కావలసిన ఇండస్ట్రియల్ లైసెన్సులుకూడా ఇంతవరకు లభ్యంకాలేదు. సహకార రంగంలో పెట్టు పరిశ్రమలకు ఇండస్ట్రియల్ లైసెన్సులను ఎట్టి అశ్యతరము లేకుండగా మంజూరు చేస్తామని చెప్పుచూ అట్లు చేయక కాలయాపన చేయుట సమంజసముగాలేదు. లైసెన్సులు మంజూరు కానందున విదేశ ప్రభుత్వములు ఇస్తున్న అప్పులను ఉపయోగించుకొనలేక పోవుచున్నాము తాత్సము జరిగినకొలదీ నష్టము అధికమగుచున్నది. పరిశ్రమలలో వెనుకబడిన ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల విషయములో ఈ విధముగా జరుగుట విచారకరము.

తర్వాత శ్రీ కానిన బసవరాజుగారు మాట్లాడుతూ, మనదేశం బీద, అభివృద్ధిలో విశ్వదుండే పరిస్థితి అటు మిల్లులకూ ఇటు చేనేత పరిశ్రమకూడా తప్పనప్పుడు గ్రామీణ పవరు మగ్గాలను ప్రవేశపెట్టడంలో ఏమి ప్రమాదం వుందో తెలియదన్నారు పైగా వీటి ప్రవేశం వల్ల చేనేతవారు మరింత నిరుద్యోగులయ్యే ప్రమాద ముందన్నారు.

తర్వాత కానసమందలి సభ్యులు శ్రీఅక్కల కోటయ్యగారు మాట్లాడుతూ, పవర్ మగ్గాలను వ్యతిరేకించడంలో అర్థంలేదంటూ నేడు హైదరాబాద్‌లో అర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు చేసిన ప్రసంగాన్ని విమర్శించారు. ఆంధ్రప్రభుత్వం అవసరిస్తూ వస్తున్న విధానానికి ఈ వైఖరి విరుద్ధమని అందించారు.

మంత్రి శ్రీ అప్పారావుగారు చేనేత సప్తాహాలు జయప్రదంగా జరగాలనిఆకాంక్షిస్తూ మాట్లాడారు. యూరప్ దేశాలకూ, ప్రాచ్య దేశాలకూ చాలా తేడాలున్నాయన్నారు. అదేశాలలో జనాభా తక్కువ గనుక వాడకి సరింత యాంత్రికీకరణ అవసరంకాగా, జనాభా హెచ్చుగావున్న మన దేశంలో వృత్తి కల్పన ముఖ్యమైన సంగతి అన్నారు.

అదృష్టవశాన చేనేత పరిశ్రమను దేశ ప్రజలు సానుభూతితో తలకించి కాపాడవలసి వుందన్నారు. ఇతర రాష్ట్రాలకంటే కూడ, పవర్‌మగ్గాల విషయంలో ఆంధ్ర ప్రభుత్వం అనుసరిస్తూవస్తున్న విశ్రమైన విధానాన్ని అయన పునరుద్ఘాటించారు.

ఆంధ్ర చేనేత సహకారసంఘ కార్యదర్శి శ్రీ ఎ. వెంకటేశ్వరరావుగారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

అ తర్వాత కుమారి రత్నసావ (మద్రాసు) భరతనాట్య ప్రదర్శన జరిగింది.

పరా ప్రారంభానికిముందు శ్రీ బసవరాజుగారు చేనేత వస్త్రప్రదర్శనను శ్రీ కోటయ్యగారు సప్తాహాన్ని ప్రారంభించారు.

రాజమండ్రి రిక్షా కార్మిక సంఘ కార్యకర్తలపై కేసు కొట్టివేత

రాజమండ్రి, ఏప్రిల్ 12

రాజమండ్రి రిక్షావర్కర్స్ యూనియన్ కార్యకర్తలపై, సిటీబస్సువారిచ్చిన రిపోర్టు ఆధారంగా, పోలీసులు పెట్టిన కేసులో ముద్దాయిలు నిర్దోషులని రాజమండ్రి జూడీషియల్ మేజిస్ట్రేటు తీర్పునిచ్చారు

సిటీబస్సులను విపరీతంగా ఓవర్‌లోడు చేస్తున్నారనీ, లగేజీలు వేస్తున్నారనీ దాని వల్ల రాజమండ్రి పట్టణంలోని వేలాది రిక్షా కార్మికుల జీవనోపాధికి నష్టం కలుగుతోందనీ రాజమండ్రి రిక్షా యూనియన్ తరపున గత కొద్ది సంవత్సరాలుగా అధికారులకు మహజర్లు సమర్పించాం కాని అందు పై ఏ విధమైన చర్య తీసుకోలేదు

8-9-64 వ తేదీ సాయంత్రం 6 గంటలకు 2 వ నెంబరు సిటీబస్ నిబంధనలకు విరుద్ధంగా ఓవర్‌లోడు చేయబడిపుండగా రిక్షా యూనియన్ తరపున 2 వ టౌను పోలీసు వారికి రిపోర్టు చేయబడింది. 45 మంది ప్యాసింజర్లుండవలసిన సిటీబస్‌లో 80 మంది వున్నారు కాని పోలీసువారు 30 మంది ప్యాసింజర్లు మాత్రమే అనంగా వున్నారని ప్రిన్సిపల్ జ్యూడిషియల్ నెం 1 మేజిస్ట్రేటు వద్ద కేసు పెట్టారు. ఆ సందర్భంలో సిటీబస్ వారికి రు 20 జరిమానా వేయబడింది.

12 9-64 తేదీ రాత్రి మొదటి ఆటవదిలాక ఇన్స్పెక్టర్ వీరేశలింగం ప్రతిపక్షపక్ష 2 వ సిటీబస్సును ఆపగాస్థానం దుపద్ద కాకుండా ఇతర స్థలాలలో బస్సు ఆపడం పరికాదని ఎంగం గంగరాజు అనగా పరుగ జరిగింది.

ఈ సందర్భంలో 2 వ టౌన్ పోలీసు ఇన్స్పెక్టరు రిక్షా యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎస్ వి చౌదరి, ఉపాధ్యక్షులు శ్రీ మూర్తి నూకరాజు కార్యదర్శి శ్రీ దంగేటి అప్పారావు, శ్రీ జగన్నాధపురపు అప్పారావు, శ్రీ ఎంగల గంగరాజు గార్లపై నెం. 2 సిటీ బస్ వారుఇచ్చిన రిపోర్టుపై కేసు పెట్టారు. తమ ఓవర్ లోడును సటించినందుకు కక్షగా ఈ రిపోర్టు నిచ్చారని యూ వి యస్ నాయకులు చెప్పినా పోలీసు అధికారి వినిపించుకోలేదు

ఈ కేసును విచారించి జూడీషియల్ మేజిస్ట్రేటు శ్రీ ఇ. ఎల్. భగీరథరావు నిందితులను నిర్దోషులుగా నిర్ణయించి కేసు కొట్టివేస్తూ తీర్పు చెప్పారు.

పై కేసులో పోలీసుల తరపున ఎ పి పి. శ్రీ శర్మ, నిందితులతరపున ప్రసిద్ధక్రిమినల్ లాయరు శ్రీ ఎం వి ఎస్. ఆర్ శర్మ వారి జూనియర్స్ శ్రీకెడుబంగారావు శ్రీఎం లక్ష్మణ శర్మగారలు వాదించారు శ్రీ శర్మగారు చాలాసేపు ఉదిరంగా వాదించారు.

పై కేసులో విచిత్ర మేమంటే ప్రాసిక్యూషన్ తరపున 12 మంది సాక్షులు విచారించబడగా డిఫెన్సు తరపున ఒక్కడూ లేడు. (వి. వి.)

మద్రాసు రేవులో పని మెరుగుదలకు ప్రోత్సాహక బహుమతులు

మద్రాసు ఏప్రిల్ 11

రేవు కార్మికులలో గ్రామీణోత్పత్తిని పెంపొందించేందుకు పని పెరుగుదలకు మరొక బహుమతి పథకాన్ని అమలు చేయటానికి మద్రాసుపోర్టు ట్రస్టు అధికారులు నిర్ణయించారు

ఓడరేవులో ఆహార ధాన్యాల బస్తాలను ఓడలకు ఎత్తడం, దింపడం పనులలో వుండే కొన్ని తరగటులు రేవు కార్మికులలో ఈ పథకాన్ని అమలు చేస్తారు.

ఈ పథకం ప్రకారం మొదటి బహుమతి క్రింద ఒక్కొక్కరికి ఇరవై రూపాయలు యిస్తారు రెండవబహుమతి క్రింద ఒక్కొక్కరికి పది రూపాయలు ఇస్తారు.

ప్రతినెలా, ఈ బహుమతులను ఇస్తుంటారు. ఒక నెలలో కార్మికుల గ్రామీణ శక్తిని లెక్కించి ఎవరు ఎక్కువ శ్రమ శక్తిని ఉపయోగించింది, పరిశీలించి వారిని ప్రథమ ద్వితీయ తరగతులుగా విభాగించి ఈ బహుమతులు ఇస్తారు ప్రథమ బహుమతికి ఎందరు అర్హులయితే అందరికీ కూడా ఒక్కొక్కరికి ఇరవై రూపాయలు ఇస్తారు. అదేవిధంగా ద్వితీయ బహుమతికి అర్హులైన కార్మికులకు ఒక్కొక్కరికి పదేసి రూపాయలు ఇస్తారు.

ఈ పథకం ఏ రోజునుంది అమలు జరిపేది పోర్టు ట్రస్టు చైర్మన్ నిర్ణయిస్తారు. ఈ పథకాన్ని అమలు జరిపిన మూడుమాసాల పిదప, దీనిని అమలుజరిపినందువల్ల కలిగిన ఎతిశాలను పరిశీలిస్తారు.

ఇది మంచి ఫలితాలను యిచ్చినట్లయితే ఇతర తరగతుల రేవు కార్మికులకు కూడా దీనిని అమలు పరింపజేస్తారు.

ప్రస్తుతం ఇప్పుడు ఈ పథకం ఎలక్ట్రిక్ వర్కర్లు, క్లేన్ ఆపరేటర్లు, స్టీవిడోర్స్ సిగ్నలర్లు, టిండ్లు, సించ్‌మెన్ మొదలగు రేవు కార్మికులకు వర్తిస్తుంది.

మద్రాసు రేవు అధికారులు ఇటువంటి పథకాన్నొకదానిని ఏప్రిల్ 7 నుండి ఇక్కడ అమలు జరుపుతున్నారు. ఇప్పుడు అ మలు జరుపుతోంది రెండవ పథకం అహారధాన్యాలు బస్తాలను ఓడల నుంచి దిగుమతులను ఓడలకు ఎత్తడంలోను పనిని త్వరితం చేసేందుకు ఇప్పుడు యీ పథకాన్ని రేవు అధికారులు అమలు చేస్తున్నారు.

ఏప్రిల్ 7 న అమలు జేసిన మొదటి పథకంవల్ల రేవులోపల పని త్వరితంగా జరుగుతూ వుంది. అందువల్ల ఇప్పుడు రెండవ బహుమతి పథకాన్ని కూడా అమలు చేస్తున్నారు.

నెల్లూరులో హోటల్ కార్మికుల సమ్మె

నెల్లూరు, ఏప్రిల్ 12

నెల్లూరు రామవిహార్‌లో అరుణహోటలు యజమాని, కృష్ణన్ కుట్టి అను వర్కర్‌ను అక్రమంగా పనినుండి నిలిపివేశారు. హోటలు వర్కర్సు యూనియన్ నాయకులు దీనిపై యజమానితో మాట్లాడారు

ఆ వర్కరును పనిలో పెటుకోవలసిందిగా లేబరు ఆఫీసుకూడ సలహాయిచ్చారు. కాని ప్రయోజనంలేకుండా 9 వ తేదీ వుదయం నుండి ఆహోటలు కార్మికులు సమ్మె చే

ఏజెంట్లుకావలెను

కార్పెట్లు మరియు బెడ్‌షీట్లుకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను.

వివరములకు వ్రాయండి:

PARASAKTHI & Co P B No-13 BHAVANI.

ACCOUNT TEST

Revenue Part I & Criminal Judicial Test (Andhra Pradesh) Questions/Answers for all Parts Available Apply Account Test Institute, Madras 8

డాక్టర్ గా ఉండండి

పోస్టల్ ట్యూషన్‌ద్వారా ఇంటి దగ్గర కూర్చుని హోమియో వైద్యంలో ఉన్నతమైన మూడు డిగ్రీలనుపొందండి వ్రభుత్వం గుర్తించిన సంస్థనుంచి M D H M Sc (Homoeo) Gold Medalist డిగ్రీలనుపొంది డబ్బును, పేరు ప్రఖ్యాతులను పొందండి, ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homoeopathic College (VAV) P B 89 Jullundur City

సాటిలేనిది



అట్లాస్ టీ

విక్టర్-మార్షల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ 63, మింట్ రోడ్, బొంబాయి-1

PANORAMA-652/FEL

పెద్ద ప్రహసనంగాఉన్న సహకారవ్యవసాయసంఘాలు

[2 వ పేజీ తరువాయి]

ఎందుకు అవ్వలు ఇవ్వకూడదో నాకు అర్థం కావడంలేదు.

శ్రీ ఎన్. జి. రంగా: వ్రభుత్వం యిప్పుడు ఈ పథకం గురించి ఆలోచిస్తూ ఉందని ఇది అనాదరణీయమైన పథకం అనుకోండి!

శ్రీమతి విమలాదేవి: సహజ వికాసశాఖవారు సహకార వ్యవసాయం గురించి గొప్పగా చెబుతారు. ఈ శాఖ ఉపమంత్రి, మా రాష్ట్రం నుండి వచ్చినవారే. వారికి ఈ వ్యవసాయ సహకార సంఘాల వ్రహసనం అంతా తెలుసు. ఇది పేద తరగతులవారికి అంటే షెడ్యూల్డు తరగతులవారికి తగు న్యాయం సమకూర్చడానికి, తోడ్పడటానికి ఉద్దేశింపబడినవి, 18 ఏళ్ళ క్రితం ఈ షెడ్యూల్డు తరగతుల వారు చాలా ఆరోగతిలో ఉన్నారు. వారు ఈనాడు ఏస్థితిలో బాగుపడ్డారా! అని మంత్రిని అడుగుతున్నాను. కాని ఆయన సమాధానం అందుకు వ్యతిరేకంగా ఉంటుందని నాకు తెలుసు. ఈ పద్దు గురించిన నివేదికలో ఇది సహజంలోని పేదవారికి తోడ్పడటానికి ఉద్దరించినట్లు చెప్పబడింది కాని ఈ పేద తరగతులవారి జీవితాలు బాగుపడటానికి వ్రభుత్వం ఏమీ చేయలేదు.

కొల్లేరు భూములు

నేను ఇదివరకే చెప్పినట్లుగా ఈ సహకార వ్యవసాయ సంఘాలు ఒక పెద్ద వ్రహసనంగా తయారయ్యాయి ఉదాహరణకు పశ్చిమ గోదావరి జిల్లాలో కొల్లేరు అనే పెద్ద సరస్సు వుంది, దీనిని ఉపయోగించి రెండవ పంటను పండించవచ్చు. ఇక్కడ పీడ్సు లేబర్ సొసైటీలను ఏర్పరచాలని, అనుసూచిత్యుల్డ్ తరగతులకు వినియోగపడాలని వ్రభుత్వం ఉద్దేశించింది. కాని ఏమి జరిగింది? వ్యవసాయ కార్మికుల కోసం అనేక సొసైటీలను రిజిస్టరు చేయడానికి నేను స్వయంగా వ్రయత్నించాను. కాని, ఆ సంఘాలు రిజిస్టరు చేయబడలేదు. కనీసం ఈ సంఘాలవారు చెప్పిన నివేదికలను కూడా అధికారులు వినలేదు. పెడచెవిని పెట్టారు. కాని, అదేచోట "కొల్లేరువ్రభువులు" అనే తరగతి వారు అక్కడ ఉన్నారు. వీరు ఒక్కొక్కరు వందల ఎకరాలు గల పెద్ద పెద్ద భూస్వాములు. వారు తమ తమ గ్రామాలలోనే సహకార వ్యవసాయ సంఘాలు ఏర్పరచగలరు. కాని వారు కొల్లేరు భూములను అడిగిందే తడవుగా వారికి భూములు మంజూరు అయిపోతాయి ఎప్పుడు ఎన్నికలువస్తే అప్పుడు వీరు కాంగ్రెస్ వారికి కుడి భుజాలుగా నడిచేస్తారు. అందుచేత వీరు ఏ విధంగా జరగాలంటే ఆ విధంగా వ్రభుత్వం చేస్తుంది. ఈ సహకార సంఘాల వలన పేదలకు, వ్యవసాయ కార్మికులకు కలిగేమేలు ఏమీ లేదు. అందుచేత వినామీ సంఘాలనుకాక నిజమైన సహకార వ్యవసాయ సంఘాలను మాత్రమే రిజిస్టరుచేయాలి.

శ్రీ రంగా: వాళ్ళేమీ చెయ్యలేదు.

శ్రీమతి విమలాదేవి: చిన్న చిన్న భూకామందులు తమ భూమిని పాగుచేసుకోవడం కష్టం అయిపోతుంది. కిట్టదంలేదు. శ్రీ రంగాగారి పెద్ద రైతుల్నిగురించికాదు. నేనెప్పుడు చిన్న రైతులగురించి మాట్లాడుతుంటాను.

శ్రీ రంగా: వాళ్ళు నా వాళ్ళే

స్పీకరు: ఇంతవరకు అమె శ్రీ రంగాతో ఏకాభిప్రాయం కలిగివున్నారు. ఇప్పుడు భేదాభిప్రాయం తెలుపుతున్నారు.

శ్రీ అల్వారెడ్డి: కాదండి. శ్రీ రంగాయే ఆమె అభిప్రాయంతో ఏకీభవించారు.

శ్రీమతి విమలాదేవి: ధనిక రైతాంగం సహకార సంస్థలోకి రావడం గురించి నేను మాట్లాడలేదు. చిన్న భూకామందులు తమగూడ వ్యవసాయం చేసుకోవడం కష్టంగా వుండి బాధపడుతున్నారు కొందరు కౌలుదార్లు సహకార సంఘాలలోకి రావాలని గట్టిగానే ఆలోచిస్తున్నారు. ఈ పెద్దవాళ్ళనిచూసి వాళ్ళకిబెదురు. వ్రభుత్వం వాళ్ళకి ఏసౌకర్యాలూ కలిగించదు. నూటికి దు 30 దు 40 దు ఇచ్చి అప్పులు తెచ్చుకుంటారు. వారి భూములు తీసేసుకోడానికి బదులు, వారందరినీ ఏకముఖం చేయడానికి వ్రభుత్వం పూనుకోవాలి వారికి రుణసౌకర్యం కలిగించాలి విత్తనాలు, ఎరువులు, తదితరాలూ ఇవ్వాలి కో-ఆపరేటివ్ సొసైటీల్ గురించి చెప్పారు ఈనాడు మన దేశంలో పెద్దగా బ్లాక్‌మార్కెటూ సాగిస్తున్నవి ఇవే. ఇతర దొంగ వ్యాపారులు కూడా వీటి అంత ఎక్కువగా బ్లాక్‌మార్కెట్ లాభాలు చేసుకోగలుగుతున్నారనుకోను. వ్రభుత్వ ధనాన్ని వారెన్ని పద్దతులలో అపహరిస్తున్నారో చెప్పాలంటే గంటలుకాలవు ఉదాహరణకి, ఒక కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ 250 బస్తాల ఎరువు పోయిందంది. విచారణకి పోలీసులు వెళ్ళేదు కాని అక్కడ చూపిన గోడౌన్‌లో 150 బస్తాలు కన్న ఎక్కువపట్టేటందుకు చోటు లేదు ఆ మాత్రానికక్కడా చోటుచాలదనేచెప్పవచ్చు. కాని పోయినవి 250 బస్తాలట. పోలీసులు పర్యటలు తీసుకోవాలను కొన్నారు, కాని పెద్ద పెద్దలు అడ్డువడ్డారు. వారిలో రాష్ట్రమంత్రులూ వున్నారు. అంతా పోగడిశేసు బయటకు రాకుండా కమ్మేశారు. ఎరువుల్ని మార్కెటింగ్ సొసైటీల కిచ్చారు. జిల్లా మార్కెటింగ్ సొసైటీలు వానిని అమ్ముతున్నాయి. అమ్మోనియం నైట్రేటూ, అమ్మోనియం సల్ఫేటూ బస్తా 31-32 రూపాయలకు తెచ్చి 72 - 80 రూపాయల వరకూ అమ్ముతున్నారు. ఎరువుల్ని కల్తీచేసే అధికారం వాళ్ళకిచ్చేరు. అన్నీ మిశ్రమంచేసి రైతులకు ఇస్తున్నారు. వారి చేతిలో ఆ మిశ్రమం అద్భుతంగా సాగిపోతూంది. అమ్మోనియం సల్ఫేట్‌ను పారాబట్టీలకు అమ్మేస్తున్నారు. మన్నూ మశానం. చెత్తా, చెదారం కలిపి మేలురకం అమ్మోనియంగా అమ్మేస్తున్నారు.

శ్రీ పి.ఆర్.వజీర్ కోఆపరేటివ్ సొసైటీలే అలావుంటే ఇంక కోఆపరేటివ్ వ్యవసాయం ఎలా వుంటుందో .. (అడ్డు ప్రశ్నలు)

స్పీకర్: గౌరవనీయ సభ్యురాలు మాట్లాడండి.

శ్రీమతి విమలాదేవి. నేనో విదేశీభాషలో మాట్లాడుతున్నాను. నాకు మరో అయిదు నిమిషాలు వ్యవధినివ్వాలి. ఈ ఎరువుల్ని సమీకరించాలి. కనీసం సమితి ఆఫీసులు గ్రామాలకు దగ్గరగావుంటాయి. అక్కడే ఏమిజరుగుతుందో గ్రామస్థులకు తెలుస్తూంటుంది. నేనీ సద్దతి సూచిస్తున్నా. వ్రయత్నించండి. అది కూడా విఫలమయితే అప్పుడు సరావరి రైతు అనేఇవ్వవచ్చు. మరో మార్గం లేదు.

గ్రామీణప్రాంతాలలో రుణ సౌకర్యాలు హెచ్చు చేయడానికై వుద్దేశింపబడిన పరపతి సంఘాలు వలుకుబడి గలవారి చేతులలో వున్నాయి. వారిపేరునా, వీరిపేరునా అప్పు తీసుకొంటారు. తిరిగివ్వలేరు. సంఘం వ్యవహారాలు స్తంభించిపోతాయి. అది బయటపడుతుందనిపించినప్పుడు మంత్రిగారి ఆఫీసులోని పెద్ద పెద్దల్ని వట్టుకొని కమ్మేసేస్తూంటారు. నిజంగా డబ్బు అవసరమయి, తిరిగి ఇవ్వగల వాళ్ళకు రుణం దొరకదు. ఏమంటే రుణం ఇచ్చేది వ్యక్తులనుపట్టికాదు. సొసైటీలనుపట్టే వాని శక్తి సామర్థ్యాలను పట్టే ఇస్తారు. ఈ విషయాల్ని ఎవరన్నా ప్రభుత్వ దృష్టికి తెస్తే అతడు ఇబ్బందుల పాలవుతాడు కాకినాడలో జరిగిన సంఘటన ఒకటి చెప్తాను. గౌరవనీయులయిన ఉపమంత్రి లోక్ పథకు ఎన్నుకోబడినది. అక్కడినుంచే. అక్కడొక బ్యాంకువుంది. దాని పర్యవేక్షిస్తారు శ్రీ వెంకట సుబ్బయ్య అందులో జరుగుతున్న మోసం, దగా మొదలయిన వానిని ఆయన బయట పెట్టారు. ఈ వేళ ఆ వెంకట సుబ్బయ్య కనబడ్డం లేదు, కనిపించకుండా పోయింది పార్లమెంటు సభ్యులు శ్రీ పి. వెంకట సుబ్బయ్య కాదు. ఆయన పేరు. రాష్ట్ర శాసనసభలో ఈ విషయం చర్చకువస్తే ఆయన సాధు సమాజ్‌లోనో. అల్లాంటిదే మరొక దానిలోనో పోయి చేరేదని సమాధానం ఇస్తారు. హోం మంత్రిగారి సాధు సమాజ్‌లో ఆయన చేరినట్లు లేదు బ్యాంకుకు సంబంధించిన కొందరు ఆయనను దండించి చేశారని అనుమానించబడుతూంది. ఇదీ పరిస్థితి. ఎవరన్నా బయటపడితే వారికి రక్షణలేదు.

ఇంకొక్కమాటచెప్పి ముగిస్తా. నే విదంతా చెప్తున్నది ఈ శాఖను తీసుకుపోయి ఆహార వ్యవసాయశాఖకు వప్పచెప్పాలనికాదు ఆ శాఖ పని ఇంతకన్న బాగుండలేదు. మంత్రిగారు చాలా మంచివారు. ఆయన మా ప్రాంతం వచ్చారు. అక్కడ ఒక డాక్టరు పంచాయతీ సమితి అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు. అక్కడ మంచిపని జరుగుతూందని ఆయన చూశారు. పంచాయతీరాజ్ సంస్థల నిర్వహణకు వ్రభుత్వం అధికారవర్గం మీదనో, తమ పార్టీవారి మీదనో ఆధారపడుతూంది. పంచాయతీరాజ్ యొక్క మంచి లక్షణాలను వారు అమలు జరపడం లేదు తమ పార్టీ వ్రయోజనాల కన్న దేశ వ్రయోజనాలకు ప్రాముఖ్యత నిచ్చినప్పుడే వ్రజలు మనస్ఫూర్తిగా సహకరిస్తారు. వ్రతివారు సహకరిస్తారు. ఈ మోసాలనూ, అసమర్థతలనూ మేము జరపరచు. ఈ విషయాన్ని మంత్రిత్వశాఖ శ్రద్ధగా ఆలోచించాలి. అప్పుడే వ్రజలలో వున్న మంచివాళ్ళు సహకరిస్తారు. విజయమయిన పంచాయతీరాజ్ అమలు జరుగుతుంది."

ఇండోనీషియా ప్రజలకు మలేషియా ప్రధాని విజ్ఞప్తి

కౌలాలంపూర్, ఏప్రిల్ 11

ఇండోనీషియా వ్రజలకు మలేషియా అధ్యక్షుడు టుంకు అబ్దుల్‌రహ్మాన్ నేడు మలేషియా రేడియో ద్వారా శాంతి విజ్ఞప్తి చేశారు. మలేషియా - ఇండోనీషియాల మధ్యగల వివాద పరిష్కారానికి అమెరికా. అఫ్రికా దేశాలమధ్య వర్తిత్వాన్ని అంగీకరించడానికి తాము సుముఖంగా వున్నామని చెప్పారు.

మలేషియా - ఇండోనీషియాల జాతి సంస్కృతి, మతం ఒకటేనని, ఉభయదేశాల వ్రజలు పరస్పరం పూర్వవనరేదానికి బదులు కలిసి పురోగమించడం మంచిదనీ అన్నారు. ముస్లిం మతస్థులమగా మనం మన మతధర్మాలను పాటించి పరస్పర కలహాలను మానుకోవాలి. అంతేకాదు, వ్రపంచంలో ఎక్కడ ఉద్వేగపడ్డన్నా వివారించడానికి మనం వ్రయత్నించాలి అని చెప్పారు

తమ నిద్దాంతాలతో ఏకీభవించటం లేదని సుకర్నో తమకు గారవం వచ్చుకుందని వినియోగించి మలేషియా జాతిని అణిచివేయడానికి కమ్యూనిస్టులు వ్రయత్నిస్తున్నారని అన్నారు.

అధికార భాషాచట్టం సవరణ బిల్లు రూపొందించ బడుతున్నదని శ్రీ కామరాజ్ వెల్లడి

మద్రాసు, ఏప్రిల్ 11

ఇంగ్లీషును సహ అధికార భాషగా కొనసాగించే విషయంలో కేంద్రీకరులు నెహ్రూ యిచ్చిన హామీలను దట్టబద్దం చేసేందుకుగాను అధికార భాషా చట్టాన్ని సవరించడానికి కేంద్ర వ్రభుత్వం చర్యలు తీసుకొన్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ తెలిపారు.

అయన ఢిల్లీ నుంచి నేటి ఉదయమే ఇక్కడకు వచ్చారు.

శ్రీ కామరాజ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, నెహ్రూ హామీలకు చట్టరూపకల్పించడానికి, ఏ రూపంలో బిల్లును వ్రవేశపెడితే వరిశీలించేందుకు పార్లమెంటరీ మంత్రిమండలి నడ్కమిటీ తనవంతు పూర్తి చేసిందని ఇప్పుడు బిల్లు రూపొందించబడుతూవున్నదని శ్రీ కామరాజ్ వెల్లడించాడు.

అఖిలభారత సర్వీసులలో పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల విషయం శ్రీ కామరాజ్ వ్రస్తావించి, ఈ పోటీ పరీక్షలలో అభ్యర్థులు తమ ప్రాంతీయ భాషలలోగాని, హిందీలోగాని, ఇంగ్లీషులోగాని పరీక్షపత్రాలకు జవాబులు వ్రాయవచ్చునని అన్నారు. అయితే ఇది తన స్వంత అభిప్రాయమని వివరించాడు. ఈ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఇటువంటి సౌలభ్యం కల్పించడం చాలా కాంక్షనీయమని భాషా సమస్య మీద భవిష్యత్తులో ఎటువంటి వివాదం తలెత్తకుండా వుండేందుకు ఇది అవసర మని శ్రీ కామరాజ్ చెప్పారు.

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకుగాను శ్రీ కామరాజ్ తిరిగి ఈ నెల 19 వ తేదీన ఢిల్లీ వెళతారు.

ఈ నెల చివరి వారంలో ఆయన తిరిగి మద్రాసువచ్చి, 20 లేక 24 రాజాజీ పాటు మద్రాసు రాష్ట్రంలో పర్యటిస్తారు.

సభలు -సమావేశాలు

తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం రాజమండ్రిలో ఏప్రిల్ 14, 15 తేదీలలో జరుగుతుంది. సమావేశం 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రారంభమౌతుంది.

కుటుంబ నియంత్రణవద్దతులవల్ల వ్రజల్లో మొదట ఉన్న విముఖత క్రమంగా తొలగిపోతున్నదని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిత్వశాఖ వివేదిక తెలుపుతుంది.

అఖిలభారత మహిళా రచయిత్రుల సదస్సు ఆశయాలు; లక్ష్యాలూ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీఆధ్వర్యాన ఏప్రిల్ 25న హైద్రాబాద్‌లో ప్రారంభం

రచనా వ్యాసంగం హృదయానికి వ్రమోదాన్నిచ్చేదీ, సంఘాన్ని సంస్కరించేదీ అని అందరూ ఒప్పుకున్న విషయమే, ఆడవాళ్ళయినా, మగవాళ్ళయినా చక్కగా హృదయగత భావాలను కాగితంమీద పెట్టగలిగితే వారు గౌరవించదగవారు, అన్ని రంగాలలో వలెనే రచనావ్యాసాంగంలోనూ భారతీయ స్త్రీ అనాదినుండీ తన వ్రతిభ చూపిస్తూనే ఉన్నది. వేద కాలంలో మంత్రద్రష్టలైన ఋషులతో సమానంగా ఋక్కులిచ్చిదర్శించిన స్త్రీలూ ఉన్నారు. రాజాస్థానాల్లో పేరుపొందికావ్యదర్శలలోపాలొని విజయాన్ని పొందిన స్త్రీలూ ఉన్నారు లలిత కళల్లో ఒకటైన కవిత్వం విజ్ఞానికి లలిత లలిత మయిన స్త్రీ హృదయ భావన వల్లనే ఎక్కువ రాణిస్తుంది.

ఈ నాడు వివిధ భారతీయ భాషల్లో మెచ్చుకోదగ్గ పారవశ్యత కృషి చేస్తున్న మహిళలున్నారు భావలు వేరైనా. అంతర్గతంగాఉన్న ఆదర్శాలూ, ఆశయాలూ వీరందరికీ ఒక్కటే అందరిలోనూ వ్రతిబింబించి, నలుదిక్కులా తన కాంతి విశేషాన్ని వ్రసరిస్తున్నది అద్వైతమైన భారతీయ ఆత్మస్వరూపమే అనడంలో విప్రతిపత్తిలేదు. కాని, వీరందరూ పరస్పరం సన్నిహితమైన అవగాహన కలిగి ఉండడానికి, ఒకరినొకరు ఋజువుగా అర్థం చేసుకుని సహకారంలోని తీపిని, సహజీవనంలోని మమతనూ అనుభవించడానికి వీళ్ళందరి మధ్య భావలు అడ్డుగోడల్లా ఉన్నాయి కదా. ఒక విధంగా, భారతదేశం బహుభాషాసంపద కలిగి ఉండడం వల్ల అదృష్టవంతమైన దేశం అని అనుకోవచ్చు. మరో విధంగా ఈ సంపదే, మన భావ క్యానికి, ఏకసూత్ర భావనకు అడ్డంగా అడ్డువస్తున్నందువల్ల, అదృష్టహీనం కలిగిన దేశమనే అనుకోవచ్చు

ఈ భాషా సమస్యను అధిగమించి భావోన్నత్యాన్ని మాత్రమే అందరూ ఆస్వాదించడం అతి ముఖ్యం అదిఎలా చేయాలి?

ఈ ప్రశ్న అలా వుంచి మరో కొన్ని ప్రశ్నలున్నయ్. అవి అన్ని రంగాలలో స్త్రీ నెదుర్కొంటున్న ప్రశ్నల వంటివే. రచనా వ్యాసంగంలో స్త్రీ చేసిన కృషియెంత? తన్మూలంగా అవిడకున్న స్థాన మెటువంటిది పురుషులతో ఈ రంగంలో స్త్రీ సమానత్వం పొందగలదా? — ఇవన్నీ జవాబులు అవసరమైన ప్రశ్నలే. — కాని వీటికి జవాబులు ఎవరు చెప్పారు?

స్త్రీ జీవితం కేవలం గృహానికి పరిమితమై బాహ్య వ్యవహారాలు అవిడవి కానట్లుగాఉండిపోవడం చాలాకాలంనుండీ వస్తున్న ఆచారం. ఈ ఆచారపు వలయంలోనుండి తన్ను తాను బయటికి తప్పించుకోవలసిన అవసరాన్ని గూర్చి అవిడ నిశితంగా ఆలోచించడంలేదు. అవిడకు తన గృహమే స్వర్గం. గృహపాలనాధికారం తిరుగులేని విధంగా అవిడదే. అంత పెద్ద బాధ్యత ముందు ఇతరాలు గమనించకగ్గవి కావుగదా! ఆర్థిక మాంద్యం ఏర్పడి, తాను గీచుకున్న గిరిలోనుండి బయటికి వచ్చాక, ఈ విశ్వం విశాలంగా అవిడకు కనపడ్డది, ఇందులో ఇంత వరకూ తాను జోరబడని రంగాలెన్నో ఉన్నాయ్. వృష్టిఅంతా రంగురంగుల హరివిల్లులా అందంగా ఉంది, తనలో నిద్రాణమైన శక్తి ఉరకలువేస్తూ ముందుకు దూసుకోంది, తాను ప్రవేశించలేని రంగంకానీ, తన శక్తియుక్తుల్ని ప్రదర్శించలేని రంగంకానీ, ఏదీ లేదనే నమ్మకం అవిడకు తోచింది. అందుకే అవిడ అన్నిరంగాలలోనూ ప్రవేశించి రాణించగలుగుతోంది. అటువంటి వాటిలో ఈ రచనా వ్యాసంగమూ ఒకటి. కాని ప్రతి చోటా

(మిగతా 2 వ పేజీలో)

గుంటూరు ఈస్టర్న్ సర్కస్‌లో మార్పులు



గుంటూరు ఏప్రిల్ 12

మంగళవారం ప్రదర్శనలతో తన 18 రోజుల గుంటూరు ప్రదర్శనలను ముగించనున్న గ్రేట్ ఈస్టర్న్ సర్కస్‌వారు గత మూడు రోజులుగా సరికొత్త ఫీట్సును ప్రవేశపెట్టారు. అటువంటివాటిలో (1) రెండు నిచ్చెనలు నిడుపున నిలబెట్టగా వాటిపై ఎలాంటి ఆధారం లేకుండా 8 సంవత్సరముల బాలికలు చేసే ఫీట్సు (2) 500 పౌనులు కలిగిన రాతి బండను శరీరంపై ఐతితో ఆడినట్లు ఆడటం, (3) ఒక చక్రానికి కత్తుల నమర్చి ఆ చక్రంలో బాణునిపెట్టి, ఆ చక్రాన్ని 50 అడుగుల పొడవుగల కర్రపై బారన్సు చేస్తూ ఎత్తి ఒక్కసారి క్రిందకు వదలగా ఆ చక్రం కత్తులనడుమ అతను పడటం, అదే సైంలో బాణు పేలటం వలా ఆశ్చర్యాన్ని కలుగజేస్తుంది. ప్రతిరోజూ వేలాది ప్రేక్షకులతో కిట కిట లాడుతోంది. (వి వి)



సుఖమైన చల్లగాలివీచే 'గాలిలో ఆనందించండి

గణేష్ సీలింగ్ ఫాన్

* రాలాకాలం మన్ని బాగా చవిచేయడానికి నైపుణ్యమైన జాగ్రత్తతో డిజైను కావింపబడింది.
* తయారీలో అడుగడుగునా 11 వ్యాయాణ 100% పరిశీలింపబడడంచేత చాలా నమ్మకమైనది.
* వాస్తవమైన చల్లదనం—సాధారణంకి ఎక్కువ చల్లని గాలిని ఇస్తుంది

అందమైన అనేక గణేష్ రకాలలో కావలసినది తీసుకోండి—అందరికీ అవసరమైన అందమైన ఫాన్.



చల్లగాలివీచే 'గణేష్ డిలైట్ ఫానులను వాడండి

*చల్లగాలివీచే గణేష్ డిలైట్ ఫానులు ఇతర లభ్యమయ్యే రకాలవలెగాక యూనిట్ విద్యుచ్ఛక్తి వినియోగానికి ఎక్కువగా గాలిని ఇస్తాయి!

GANESH'S

ది గణేష్ ఫ్లోర్‌మిల్స్ కంపెనీ లిమిటెడ్ (ఎంక్వైరీస్ డివిజన్) 64 కస్టమ్‌హౌస్ రోడ్, బొంబాయి 15

JWT GFM-3348 TE

గణేష్ ఫ్లోర్‌మిల్ కం. లి., పామారంగంచౌక్, విజయవాడ-1.

తెలంగాణాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: ప్రదీప్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (అం. ప్ర.)

విజయవాడకు డిస్ట్రిబ్యూటర్లు: పవర్‌టైట్ ఎలక్ట్రికల్స్, కాన్వెంటువీధి, విజయవాడ-1.

మి. యస్ & డి. ఢిల్లీ, పంజాబ్, మైసూరు రేటు కాంట్రాక్టులు అమోదింపబడిన చిట్టాలో ఉన్నవి.

విశ్వశాంతి వారి నవరస నవనవలు

స్క్రీన్‌ప్లే, దర్శకత్వం.. త్రీధర్ • నిర్మాత.. విశ్వేశ్వరరావు B.A.

BRP

ఆంధ్ర: ప్రీమియర్ • రాయలసీమ: జయలక్ష్మి • నైజాం: వాణి

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వకుంత్ర అను ప్రింటర్స్, విజయవాడ 4 వ్రదాన కార్యాలయము ఏలూరు అరవాసుబాబు ద్వారా ముద్రణ